## భావితరాలకు ఆదర్శప్రాయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ భావితరాలకు ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. ఆదివారం భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బిఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం ఎంతో గర్వకారణమన్నారు. బిఆర్. అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఎనలేని సంపద అయిన రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు.ప్రాథమిక హక్కులు, అన్ని అంశాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం లేని విధంగా ఎంతో ముందు చూపుతో రాజ్యాంగాన్ని రూపొందించి మనకు అందించడం జరిగిందన్నారు. సమాజంలో సమానత్వం రావాలని ఆయన ఆశించారని, అందుకు అనుగుణంగానే మనందరం అడుగులు వేయాలన్నారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో రంగస్వామి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


17

సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

15 సోమవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08


# పుట్టగొడుగుల వాటర్ ప్లాంట్లు

### మినరల్ ప్లాంట్ నిబంధనలే వీరికి తెలియదు - నాణ్యతలేని నీటితో నానా అవస్థలు

### కొరవడిన అధికారుల పర్యవేక్షణ

కలసపాడు, మేజర్‌న్యూస్: :కలస పాడు మండలంలోని రోజురోజుకు మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నిబం ధనలు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్లాంట్ల యజమానులు స్వచ్ఛమైన నీటి పేరుతో దోపిడీ చేస్తున్నారు. సాధారణ బోరు నీటినే మినరల్ వాటర్‌గా పేర్కొంటూ ప్రజల వద్ద నుంచి పైసలు దండుకుంటున్నారు. దీంతో శుద్ధి నీరే కదా అని లీటర్ల కొద్దీ తాగేస్తున్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

**పుట్టగొడుగుల్లా ప్లాంట్లు :**

ఐఎస్ఐ నిబంధనల ప్రకారం లైసెన్సులు పొందకుండానే నీటి వ్యాపారాలకు తెర తీస్తున్నారు . కలసపాడు మండలంలోని కనీస నిబంధనలు పాటించకుండా మినరల్ వాటర్ ప్లాంట్ సుమారు 30 దాకా మినరల్ వాటర్ పేరుతో నీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. చిన్న చిన్న హెూటళ్ల అదేవిధంగా మధ్యతరగతి వర్గాలు మినరల్ వాటర్ క్యాన్లు కొనుగోలు చేస్తుండటంతో వ్యాపారం ఊపందుకుంది. ఫలితంగా నిబం ధనలు పక్కన పెట్టిన యజమానులు సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు.

**ఖర్చు 30 లక్షల పైనే..**

ప్రభుత్వ నిబంధనలన్నీ పాటించి వాటర్ ప్లాంట్ నిర్వహించాల్సి వస్తే దాదాపు 30 లక్షలకు పైగా ఖర్చవుతుంది. అయితే ఐఎస్ఐ అనుమతి లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణకు 2 నుంచి 7 లక్షలు మాత్రమే అవుతుంది. దీంతో అధికశాతం నీటి వ్యాపారం అతి తక్కువ ఖర్చుతో ఐఎస్ఐ అనుమతి లేకుండా విచ్చలవిడిగా నీటి వ్యాపారం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతు న్నారు.

**నాణ్యత ప్రమాణాలు నిల్..**



వాటర్ ప్లాంట్లలో పనిచేసే కార్మికులకు ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయాలంటే ఇసుక ఫిల్టర్ లోకి అనంతరం కార్బన్ ఫిల్టర్ లోకి పంపాలి. ఇక్కడ శుద్ధి చేసి సాఫ్టనర్ లోకి పంపాలి. తరువాత రెండు ఫిల్టర్ల ద్వారా శుద్ధి చేసి ఆర్వో ప్లాంటుకు నీటిని పంపాలి. అక్కడ నుంచి రివర్స్ ఒస్మాసిస్ ద్వారా యువిఎవి ల్యాంప్ కు లపై సెర్డి బైజేషన్ చేసి ఓజోనైజేషన్ చేయాలి. తర్వాత నీటిని ట్యాంకులకు నింపాలి. అక్కడ నీరును 24 గంటల వరకు నిల్వ ఉంచిన తర్వాత వినియోగించాలి. ఉన్న నీటి పరిమాణం, నీటి శుద్ధత ఎప్పటికప్పుడు చూపడంతో పాటు, ప్లాంట్

4లో

## కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కాపు,బలిజలు కృషి చేయాలి

- కూటమి కొట్టే దెబ్బకు వైకాపా కుదేలవడం ఖాయం

- మాజీ సీఎం,రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్: కాపు,బలిజ సోదరులు ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని కూటమిలోని బిజెపి టిడిపి జనసేన పార్టీలకు ఓటు బదిలీ జరిగేలా ప్రజలను చైతన్య వంతులను చేయగలిగితే విజయం మన వైపే ఉంటుందని మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.స్థానిక సీఎస్ఐ కమ్యూనిటీ హాల్ నందు బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ 10 సంవత్సరాలు ప్రధాన మంత్రిగా,12 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా దేశం,ప్రజల భవిష్యత్తు కోసం శ్రమజీవిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. వైయస్సార్సీపి రాష్ట్రంలో ఎన్నికలను చట్టబద్ధతలేని వ్యాపారంగా మార్చి వేసిందని విమర్శించారు. బలిజల్లో ఐక్యత కచ్చితంగా రావాలని,అందరిని కలుపుకుని ముందుకు సాగాలని అప్పుడే మెరుగైన అవకాశాలు వస్తాయన్నారు. ఎన్నికల సమయం గనక ఓటు అడగడానికి రావడం జరిగిందని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ రాజకీయ పార్టీని స్థాపించి ముందుకు వచ్చారని, పవన్ కళ్యాణ్ కులానికి సంబంధించి నాయకుడు కాదన్నారు. పవన్ పోటీ చేసే పిఠాపురానికి తాను ప్రచారానికి పోతానని అదేవిధంగా మదనపల్లెకు

6లో

## సీఎం జగన్ తోనే అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి



గాలివీడు మేజర్ న్యూస్: సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అర్. రమేష్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. అదివారం మండలంలోని వెలిగల్లు, తూముకుంట గ్రామాల వైసీపీ నాయకులు, మండల వైకాపా ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో

4లో

# టిడిపి ప్రచార రథం పై దాడి

**ప్రచార రథం డ్రైవర్‌కి గాయాలు**

**ప్రజాస్వామ్యంలో ఇది తగునా శ్రీకాంత్ రెడ్డి**

**ఇలాంటి చర్యలకు ప్రేరేపిస్తే మీ బాషలోనే సమాధానం చెబుతాం..**

**ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి**

**ఇలాంటి దాడులు ఎన్ని చేసినా టిడిపి విజయాన్ని ఆపలేరు**

**తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లేపల్లి రాంప్రసాద్ రెడ్డి**





రాయచోటి, రామాపురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రచార రథంపై వైసీపీ అల్లరి మూకలు, రౌడీలు దాడి చేసిన సంఘటన ఆదివారం నాడు రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం మండలం కల్పనాయిని చెరువులో చోటుచేసుకుంది. అంతేకాకుండా ప్రచార రథం డ్రైవర్ ను వైసీపీ రౌడీలు తీవ్రంగా గాయపరిచారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి తన అనుచరగణంతో దాదాపు 50 వాహనాలతో అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకు ఓట్లు అడుక్కునే హక్కు స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా గ్రామాలలో పర్యటిస్తూ ఉంటే టిడిపి సైనికులను ఎదుర్కొనే శక్తి లేక ఇలాంటి చర్యలకు పాల్పడం సిగ్గుమాలిన చర్య అని తెలిపారు. అధికారం మీ చేతుల్లో ఉందని ప్రతిపక్షం పార్టీ ప్రచార రథంపై దాడి చేయడం న్యాయమా ప్రశ్నించారు. ప్రచార రథంపై దాడి సంఘటన పోలీసులకు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఈ సంఘటనపై ఎలక్షన్ కమీషనర్ కు ఎస్పీకి డిజిపికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నీకు సిగ్గు శరం ఉంటే ప్రజాస్వామ్యంలో తేల్చుకోమని సవాల్ విసిరారు.రాబోయే రోజుల్లో ఇలాంటి చర్యలకు పాల్పడితే మీ భాషలోనే తిరిగి సమాధానం చెప్పాల్సి వస్తుందని పేర్కొన్నారు. మీ వాహనాలు కూడా మాకంట పడినప్పుడు దాడులు చేసే అవకాశం

4లో

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణంలోని అంబే ద్కర్ సర్కిల్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మా త, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బద్వేల్ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి, పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సి.భాష, రాజశేఖర్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, వైస్ సర్పంచులు రుద్రవరం ప్రసాద్, రాళ్లపల్లి నరసింహులు, ఎంపీటీసీలు ఇషాక్, మహబూబ్ పీర్, బి కోడూరు మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, రవిచంద్ర రెడ్డి, వార్డు నెంబర్లు సురేష్, మనీ, జిల్లా కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, జిల్లా విద్యార్థి విభాగ ఉపా ధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, ముత్యాల ప్రసాద రావు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు విప్లవ జోహార్లు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: పిడిఎస్యు, పిఓడబ్ల్యు, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ప్రపంచ మేధావి ఆర్థికవేత్త స్త్రీవాది భారత దేశ నవనిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 133వజయంతి సందర్భంగా అదే విధంగా పిడియస్ యు వ్యవస్థాపకుడుఉస్మానియా యూనివర్సిటీ అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్బంగా కడప నగరంలోని బ్లూబెల్స్ పాఠశాలలో నిర్వహించారు. అంబేద్కర్,కామ్రేడ్ జార్జిరెడ్డిల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించిన నాయకులు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... బడుగు బలహీనవర్గాల హక్కులకై పోరాడి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని,భారత రాజ్యాంగ రచనలో ప్రధాన భూమికలు పోషించి నూతన సమాజా నిర్మాణనికి పునాదులు వేసిన ప్రతిభ శాలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ సేవలు గుర్తుకు చేసుకొని కొనియాడారు. జీనా హైతో మర్నా సీఖో, కదం కదం పర్ లాడ్ నా సీఖో,, జీవించాలంటే మరణంగురించినేర్చుకో,అడుగడున పోరాటం గురించి నేర్చుకో,అనే నినాదంతో ఉస్మానియా కేంద్రంగా వేల మంది విద్యార్థులను చైతన్య పరిచిన ఉస్మానియా నిప్పు కణం కామ్రేడ్ జార్జి రెడ్డి వర్ధంతి సందర్భంగా వారు కొనియాడారు. కార్యక్రమంలో పిడియస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న,ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు నాయకురాలు సుజాత,రాణి, మీనాక్షి, స్వాతి,శ్రీలేఖ,నవాల్, కాంత, ప్రభావతి, శ్రావణి, మహిత, వరలక్ష్మి, తులసి, జయ, హసీనా, శ్రీలక్ష్మి, సిపిఐ( ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు మోహన్, చందు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్‌కు పలువురి నివాళి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భముగా బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్ సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి పోరుమామిళ్లలోని ఆయన స్వగృహం నందు అంబే ద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమములో బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సీపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే పేదవాడి భవిష్యత్తు మారుతుంది

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, ఏప్రిల్ 14 : తంబళ్లపల్లె తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూజలు నిర్వహించి అనంతరం భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటప్ప, వేట మల్లికార్జునలు తెలిపారు. నేడు ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీల సంక్షేమం కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వారి పాలిట ఆశాజ్యోతి గా నిలిచినట్లు తెలిపారు. అనంతరం అంబేద్కర్ అమర్ రహే నినాదాలతో క్రాస్ రోడ్డు హోరెత్తించారు. తహసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి రెవెన్యూ అధికారులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మండలంలోని విఆర్వోలు, వీఆర్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

**భారత దేశ నవనిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వజయంతి సందర్భంగా జిల్లాలోని పలు చోట్ల పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.**



## అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### దాసరిపల్లి జయ చంద్రా రెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్ 14: ములకల చెరువు మండల కేంద్రంలోని నాయని చెరువుపల్లి రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుఅర్పించారు. విద్యతోనే పేదవాడి భవిష్యత్తు మారుతుందన్న సంకల్పంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అప్పట్లోనే దేశం గర్వించదగ్గ విద్యను అభ్యసించారన్నారు. అలాంటి మహానుభావుడు అడుగుజాడలలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తంబాల పల్లి నియోజకవర్గం అధ్యక్షులు ప్రతాప్‌కుమార్, ఎంఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జి తిరుపాల్ మాదిగ, మండల నాయకులు విజయ్ కుమార్, నరసింహులు, బాస్ మండల అధ్యక్షుడు నరసింహులు, బాస్ నాయకులు మంత్రాలు రమణ, వేమన్న, టిడిపి మండల అధ్యక్షులు పాలగిరి సిద్ధప్ప, వై జి సురేంద్ర, ఆనంద్ రెడ్డి , టిడిపి నాయకులు మంత్రి గిరిధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కువైట్ శంకర్, రాష్ట్ర బిసి నాయకులు గుత్తికొండ త్యాగరాజు, రాష్ట్ర బిజెపి నాయకులు గోపాల్ రెడ్డి, మౌలా, నియోజకవర్గ బీసీ నాయ కులు చిన్న కృష్ణ, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కేశవులు, ప్రసాద్ రెడ్డి, కె.వి రమణ, సోము, మాజీ సర్పంచ్ వెంకటరమణ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



రాజంపేట మేజర్ న్యూస్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎన్నారై యునైటెడ్ మాస్ మీడియా నాయకులు అస్లాం షేక్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్133వ జయంతి సందర్భంగా శుక్రవారం కువైట్ దేశంలో యునైటెడ్ మాస్ మీడియా టీం వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా దళితుల మహనీయుడు అంబేద్కర్ ను స్మరించుకుందాం రండి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా వైసిపి పార్టీ ఎన్నారై కో కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, టిడిపి పార్టీ ఎన్నారై కో కన్వీనర్ వెంకట్ కోడూరి, ఇండియన్ ఎంబసీ కార్య నిర్వాహక సభ్యులు సోముశేఖర్, బిఆర్ఎస్ పార్టీ ఎన్నారై ప్రెసిడెంట్ అభిలాష, ప్రజా సేవకులు జీలకర్ర మురళి రాయల్, వేణు డ్యాన్సర్, గంగై గోపాల్, తమిళ్ రోలెక్స్ సినిమా హీరో జెర్రీ, తమిళ్ పెరియార్ టీమ్ తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రియేటివ్ మాస్ మీడియా మస్తాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమా నికి సహకరించిన రాజంపేట అస్లం షేక్, కే ఎస్ పి ప్రకాష్, యార్లగడ్డ చిన్న, షేక్ జలాల్, అమ్ము ముబారక్, ఫిలిప్ తెన్నేటి, హైపర్ హైదర్, మహ్మద్ రఫీ, మస్తాన్ మామ, షేక్ మహబూబ్ బాషా, ఉస్మాన్ ఘనీ, హాజీ ఖలీల్, చరణ్ చెర్రీ, షేక్ దౌలత్, కళ్యాణి, షేక్ ఖాజా, శాలం విష్ణు, జమల్ వలి రాముకు అభినందనలు తెలియజేశారు.

## అంబేద్కర్‌కు బొజ్జారోశన్న నివాళి



పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి జనసేన, బిజెపి, టిడిపి ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్న పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జోహార్ అంబేద్కర్, అమర్ రహే అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రంగసముద్రం పంచాయతీ టిడిపి నాయకులు సుబ్బారావు, ఎంపీటీసీ కల్వకురి రమణ, మండల తెలుగు యువత అధ్యక్షుడు సీతా బాలాజీ, కరిముల్లా పాల్గొన్నారు.

## స్వీయ ప్రతిభకు నిదర్శనం అంబేద్కర్

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: స్వయం కృషి, స్వీయ ప్రతిభకు నిదర్శనం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలో అంబేద్కర్ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ కొందరి వాడు కాదని, అందరి వాడు అన్నారు. ఒక సామాన్యుడు మహనీయుడు కాగలడని, అంబేద్కర్ నిరుపించారన్నారు. కుల రహిత సమాజం కోసం పరితపించారని, అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే నిజమైన నివాళి అన్నారు. కాంగ్రెస్ నాయకులు లాయర్ సుబ్బారావు, రమేష్, అమర్, ఉత్తన్న, రాజు, సుబ్బ రాయుడు, మదార్ పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఈ భారత దేశంలో దిశా దశ చూపిన గొప్ప ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఈ భారత దేశంలో మొట్ట మొదటి పబ్లిక్ ఫైనాన్స్ సెక్టార్ చదివినభారతదేశం గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంసింబల్ ఆఫ్ నాలెడ్జ్ అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనే నామకరణం ప్రపంచ దేశాలు ఏకగ్రీవం చేశాయి, ఆయన చదివిన చదువు ఆయన పేరు మీద ఉన్న లైబ్రరీ రికార్డు ప్రతి ఒక్కటి కూడా చరిత్రలో నిలిచిపోయేటి, ఆయన బ్రతికి ఉన్న వాళ్ళు కూడా ఈ భారతదేశం కోసం అహర్నిశలు కష్టపడి సేవ చేశాడు. కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోస మనోహర్,స్టేట్ కన్వీనర్ చింతల దానమ్మ, మండల అధ్యక్షురాలు జీకే జ్యోతి, మైనార్టీ నాయకుడు సలీం బాయ్, కౌన్సిలర్ కమల్ భాష, రజక సంఘం టౌన్ ప్రెసిడెంట్ గోటూరు వెంకటేష్, మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు,

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఎన్ డి విజయ జ్యోతి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం పోరుమామిళ్ల పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బద్వేల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ డి విజయ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్‌లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బద్వేల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అచ్యుతరాజు, బద్వేల్ కాంగ్రెస్ యువత అధ్యక్షులు మహబూబ్ భాష, బద్వేల్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు చిన్నపరెడ్డి, బి.ఆర్కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గురప్ప, పగడాల నరసింహ, నరసింహారెడ్డి, రసూల్, బండి బాల సుబ్బయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం

### ఎంపీటీసీ మధుబాబు



రాజంపేట మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని మదన గోపాలపురం ఎంపీటీసీ మధు బాబు, బాస్ జనచైతన్య సేవా సమితి అధ్యక్షులు జల్లి నారాయణ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ఆర్అండ్‌బి బంగ్లా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం భారత రాజ్యాంగం నందు అనేక హక్కులను పొందు పరిచారు. భారత రాజ్యాంగం నిర్మాణ సందర్భంలో బి.ఆర్.అంబేద్కర్ నేను మీకు హక్కు లను భారత రాజ్యాంగంలో పొందు పరిచాను కాని హక్కులను మీరు కాపాడు కోవాలని అవసరమైతే ఉద్యమాల ద్వారా సాధించుకోవాలని చెప్పారన్నారు. కార్యక్రమంలో జయభారత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాం, శ్రీను, హరికృష్ణ, నాగేశ్వరరావు, శాంతిహరి బాస్ జనచైతన్య సేవాసమితి, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# ఫుడ్ అండ్ సైన్స్ కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందులలోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల"లో "భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి" కార్యక్రమం ఆదివారము 14 ఏప్రిల్ జరిగింది. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్. బేగ్, కళాశాల పరి పాలనా అధికారి అజ్మతుల్లా, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా కార్యక్రమంలో మాట్లాడారు. కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ నివేదిత అధ్యా పకులు డాక్టర్ రాజేష్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలను మనం అంద రం ఆచరించాలని అన్నారు. డాక్టర్ రాజేష్ రాజ్యాంగం విలువలు కాపాడుతూ ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని కోరారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేసారని, ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను అద్యయనం చేసిన అంబేద్కర్ దృఢమైన రాజ్యాంగాన్ని భారత దేశానికీ అందించారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీ లు, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేసారు. కార్యక్రమం లో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. ఎస్. బేగ్, కళాశాల పరిపాలనా అధికారి అజ్మతుల్లా, కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ నివే దిత, అధ్యాపకులు డాక్టర్ రాజేష్, అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజశేఖర్, ఎన్.వి. సుబ్బారెడ్డి కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కోచింగ్ కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణం లోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం వారి సహకారంతో పాలీసెట్, ఏపిఆర్ జేసి ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కేంద్రంలో ఆదివారం భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం అమర్‌నాథ్ రెడ్డి, నరేంద్ర గుప్తా, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో పయ నించాలని ప్రతిఒక్కరు క్రమశిక్షణ, పట్టుదల ఉంటే తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు ఉత్తమ పౌరులుగా ఎదిగి ఉన్నత శిఖరాలను చేరుకోగలరన్నారు. అనంతరం ఉచిత కోచింగ్ విద్యార్థులకు ప్రవేశ పరీక్షల స్టడీ మెటీ రియల్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

# డా వైఎస్ఆర్ యూనివర్సిటీలో అంబేద్కర్ జయంతి వేడుకలు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన అంబేద్కర్ దేశానికే గర్వకా రణమని, చురుకైన సంఘ సంస్క ర్తగా, ప్రముఖ న్యాయవాదిగా చిరస్మరణీయుడని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ. సురేంద్రనాథ్ రెడ్డి అన్నారు.డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో ఆదివారం జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో డా'బీ.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీరిజిస్ట్రార్ఆచార్యఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు.రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ. సురేంద్రనా థ్ రెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి ఆంబేద్కర్ అని అన్నారు.నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరా డిన యోధుడని పేర్కొన్నారు. కార్యక్రమం లో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి,సూపరిం టెండెంట్ వై.పవన్ కుమార్ రెడ్డి , నేషనల్ ఈవెంట్ కోఆర్డినేటర్ మనోహర్ రావ్, జాతీయ సేవా పథక ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రదీప్ కుమార్,ఉదయప్రకాష్రెడ్డి,రమాదేవి,అధ్యాపక,అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

## రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక కులానికో మతానికో పరిమితం చేయకుండా అందరివాడుగా చూడాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు అన్నారు. కడప నగరంలోని వారి కార్యాలయంలో అంబేద్కర్133 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు దేశంలోనే అణగారిన వర్గాల అభ్యున్నత కోసం కృషి చేసినమహనీయుడని కొనియాడారు. ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని మతోన్మాద శక్తులు మార్చడానికి ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే కులాలకు మతాలకతీతంగా పోరాటాలు చేసి ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకోవా లని కోరారు.ఒక వైపు ప్రస్తుత ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసి ఆయనను జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటిస్తూ ఆయన ఆశయాలు అయిన వాటిలో ప్రధానమైన విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్నాయన్నారు. అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం నేటి యువత కలిసి వారి హక్కుల సాధన కోసం కులాలకు మతాలకతీతంగా రాజ్యాంగ హక్కులు సాధించడం కోసం పోరాటాలు చేయాలని పించారు.ఈ కార్యక్రమంలో రెవలేషనరీ యూత్ ఫ్రంట్ జిల్లా కార్యదర్శి భాస్కర్ ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి గోపి ఆర్.ఎస్ పి నాయకుడు నరసింహ పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వ ర్యంలో ఆదివారం అంబేద్కర్ జ యంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు రోడ్ల సెంటర్ నుండి కోలాటం, పలు సాంస్కృతి కార్యక్రమాలు తో పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్,గుడిమే గురవయ్య, శ్రీ వీరబ్రహ్మేంద్ర కాలేజీ ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సునీల్ మాట్లాడుతూ...అంబేద్కర్ గ్లోబల్ ఐకాన్ అని భావితరాల వారు తప్పనిసరిగా అంబేద్కర్‌ను ఆదర్శవంతంగా తీసుకోవాలని కొని యా డారు. ఈయన కేవలం ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు,బలహీన వర్గాలకే కాకుండా అన్ని కులాల వారికి మేలు చేశారని, మహిళలకు ఓటు హక్కు కల్పిం చడంలో అప్పటి నాయకులతో గొడవలుపడి మరి సాధించారని అన్నారు. కార్య క్రమంలో సగిలి రవి, నారాయణ,జ్ఞానేశ్వర్,విలియం, ప్రభాకర్, హృదయ నాథ్, జగన్, సుభాష్, జగదీష్ పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలం అంబేద్కర్ సర్కిల్ వద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకోవడం జరిగింది ఈ సంద ర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సగిలి గురయ్యా మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నప్పటి పేరు బీరంజి ఆయన చదువుకుంటున్న పాఠశాలలో అంబేద్కర్ యొక్క తెలివితేటలకు ప్రతిభను గమనించి ముగ్ధుడైనాడు. అంబేద్కర్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అన్ని విధముగా ఆదరించేవాడు అయినా చూపిన ఆధార అభిమానులకు కృతజ్ఞతగా తన పేరును భీంరావురంజి అంబేద్కర్‌గా మార్చుకొని ప్రపంచంలో బిఆర్ అంబేద్కర్‌గా పిలువబడినాడు. కార్యక్రమంలో కెవిపిఎస్ ప్రవీణ్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు సుదర్శన్ నాగూర్ వలి హుస్సేన్ పేరా సల్మాన్ జాన్ ప్రకాశం పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు నివాళి



బద్వేలు మేజర్ న్యూస్: ఆదివారం బద్వేలు పట్టణంలో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ ఫౌండర్, జాతీయ చైర్మన్ జి.పి.నరసింహులు ఆదేశాల మేరకు ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లోకా సమస్త హ్యూమన్ రైట్స్ ఉభయ తెలుగు రాష్ట్రాల డైరెక్టర్ ఎం.వి.నాగేంద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ యు. రఘురాము మాట్లాడారు. కార్యక్రమంలో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ బద్వేలు నియోజకవర్గ వైస్ చైర్మన్ జి.మౌలాలి, మహిళా విభాగ చైర్పర్సన్ వై.శశికళ పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉద్యోగస్తులకి, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం పాలకులను కోరే హక్కును కల్పించిన వ్యక్తి, భారతదేశలో ఉన్న ప్రజలకు విద్యా, వైద్యం, ఉపాధి కల్పించాల్సింది పాలకలేనని పాలకులను ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని, అంటరానితనం వివక్షతల పై అలు పెరుగని పోరాటం చేసి ప్రపంచ దేశాలు కీర్తించేలా ప్రజలను చైతన్య పరిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పులివెందుల డిపోలోని ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ కార్యదర్శి ఏ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ చిత్రపటానికి ఎం.ఎఫ్ శ్రీకాంత్ పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది. కార్యక్రమంలో పులివెందుల డిపో అనుబంధం సంఘాల నాయకులు జెవి రమణ, ఎస్.మోహిద్దిన్, ఆర్కేరెడ్డి, బీపీ.రెడ్డి, పి.మధు. ఎస్.నిలయ, గంగరాజు, పద్మనాభంరెడ్డి, టిఐ-టు సూరి, ఆది ఆచారి, సి.వి. ఎస్ వాసు రమణా, ఎల్.ఆర్.రామాంజనేయులు, డి.వై.రత్నం, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని కొనసాగిస్తాం

## సౌత్ ఇండియన్ జనరల్ సెక్రటరీ ఎన్ డి అజయ్ ప్రసన్న

కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: ప్రపంచ మేధావి, నవభా రత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని కొనసాగిస్తామని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియన్ జనరల్ సెక్రటరీ ఎన్ డి అజయ్ ప్రసన్న అన్నారు ఆదివారం అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలి పారు కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎ) దక్షిణాది రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి నాగదాసరి అజయ్ ప్రసన్న ఆంధ్రరాష్ట్ర లీగల్‌సెల్ చైర్మన్ వై.రమేష్ బాబు, రిపబ్లికన్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగనపల్లి నరసింహ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎ) కడప జిల్లా అధ్య క్షులు ఎట్టి కిరణ్ కుమార్ కడప జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు కిషోర్ కడప జిల్లా ట్రేడ్ వింగ్ విభాగం నుంచి దివాకర్, రిపబ్లికన్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శరత్ బాబు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎ) కడప నగర అధ్యక్షులు నాగదాసరి గాంధీ పాల్గొన్నారు.

# కువైట్‌లో డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళి

కడప కల్చరల్ మేజర్ న్యూస్: కువైట్ దేశంలో యునైటెడ్ మాస్ మీడియా టీం వారి ఆధ్వర్యంలో వైభవంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు జరిగాయి.అంబేద్కర్ వేషధారణ వేసిన వ్యక్తి అందరిని విశేషంగా ఆకట్టుకున్నాడు. స్మరించుకుందాం రండి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి ఎన్.ఆర్.ఐ కో కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, టిడిపి ఎన్.ఆర్.ఐ కో కన్వీనర్ వెంకట్ కోడూరి,ఇండియన్ ఎంబసీ కార్య నిర్వాహక సభ్యులు సోముశేఖర్, బిఆర్ఎస్ ఎన్నారై ప్రెసిడెంట్ అభిలాష హాజరయ్యారు.ప్రపంచ మేధావి, అందరివాడు అంబేద్కర్ అని వారు కొనియాడారు.ప్రజా సేవకులు జీలకర్ర మురళి రాయల్, వేణు డ్యాన్సర్, గంగై గోపాల్, తమిళ్ రోలెక్స్ సినిమా హీరో జెర్రీ, తమిళ్ పెరియార్ టీమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రియేటివ్ మాస్ మీడియా మస్తాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన రాజంపేట అస్లం షేక్, కే.ఎస్.పి ప్రకాష్, యార్లగడ్డ చిన్న, షేక్ జలాల్, అమ్ము ముబారక్, ఫిలిప్ తెన్నేటి, హైపర్ హైదర్, మహ్మద్ రఫీ, మస్తాన్ మామ, షేక్ మహబూబ్ బాషా, ఉస్మాన్ ఘనీ, హాజీ ఖలీల్, చరణ్ చెర్రీ, షేక్ దౌలత్, కళ్యాణి, షేక్ ఖాజా, శాలం విష్ణు, జమల్ వలి, రాముకు అభినందనలు తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసిన భారతీయు లందరికీ ముఖ్యంగా తెలుగు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు

# సామాజిక మార్పుకు అర్థం అంబేద్కర్

కడప వైవీయు మేజర్ న్యూస్: బహుముఖ వ్యక్తిత్వం కలిగిన న్యాయ నిపుణుడిగా, విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, సామాజిక-సంస్కర్తగా, రాజకీయ నాయకుడిగా మన దేశానికి సమాజానికి విశేషమైన కృషి చేసిన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక మార్పునకు మార్గదర్శకు డని యోగివేమనవిశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య కీర్తించారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని యోగి వేమన విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డితో కలసి కుల సచి వులు ఆచార్య వెంకటసుబ్బయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరం తరం అలుపెరగని పోరాటం చేశారన్నారు. వైవియూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి, అకడమిక్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎ.జి.దాము, కామర్స్, మేనేజ్మెంట్ విభాగ డీన్ ఆచార్య వై.సుబ్బరాయుడు అసోసియేట్ ప్రొఫెసర్ గంగయ్య, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, స్కాలర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ సారధికి పట్టం కట్టండి

### పతి కోసం సతి ఇంటింటా ప్రచారం



రాయచోటి మేజర్‌న్యూస్: దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అలాగే రాయచోటి నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని నాలుగవ సారి ఎమ్మెల్యేగా చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే సతీమణి శివ లలిత ఆదివారం మునిసిపల్ పరిధిలోని మూడవ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ మహిళలు, మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ బాష ,అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సిపి మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనకు మంచి చేసిన సిఎం జగనన్న రుణాన్ని తీర్చుకునే అవకాశం వచ్చిందని, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిలకు మీ అముల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండమైన మేజార్టితో గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ ఐదేండ్లలో రాష్టంలో సిఎం జగనన్న, రాయచోటి లో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాల గురించి ఓటర్లకు వివరించారు. అదే విదంగా శ్రీకాంత్ రెడ్డి రాయచోటి నియోజక వర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ నాయకుడిలా కాకుండా సేవకుడిలా సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. ఆయనకు కుటుంబ సభ్యుల కన్నా రాయచోటి సంక్షేమం, అభివృద్ధి కోసం ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని తెలియజేశారు.

## సీఎం జగన్ పై రాళ్ల దాడి హేయమైన చర్య : ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి మేజర్‌న్యూస్: మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై జరిగిన రాళ్ళ దాడి సంఘటన హేయమైన చర్య అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజల హృదయాలను చూరగొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జనం నీరాజనం పడుతుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడడం దారుణం అన్నారు. రాష్ట్రంలో ప్రజల నుంచి జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఈ ఎన్నికలలోను గెలవలేమన్న అక్కసుతోనే రౌడీమూకలతో రాళ్ళ దాడి చేయించడం సిగ్గుచేటన్నారు. ఇది ప్రజా స్వామ్యంలో మంచి పద్ధతి కాదన్నారు. దాడి చేసిన వారిని గుర్తించి అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## టిడిపి ప్రచార రథం పై దాడి

మొదటిపేజీ తరువాయి



ఉన్న మేము ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ దాడి చేసిన వారి పై పోలీసులు కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. టిడిపి శ్రేణులు కూడా ధైర్యంగా ఉండాలని నీకేమైనా జరిగితే నిమిషాల్లో మీ ముందు ఉంటానని రాముడు హామీ ఇచ్చారు.

## పుట్టగొడుగుల వాటర్ ప్లాంట్లు

మొదటిపేజీ తరువాయి



చుట్టూ పరిశుభ్రమైన వాతావరణం ఉండాలి. పని చేసేవారు కూడా పరిశుభ్రమైన దుస్తులు ధరించాలి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆహార తనిఖీ అధికా రులు ప్లాంటు ను తనిఖీ చేసి ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాల్సి ఉంది. ప్రతి కేంద్రం లోనూ మైక్రో బయా కెమిస్ట్రీ ల్యాబ్లు, ప్లాంట్లో 56 ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలి. కానీ ఏ ఒక్క ప్లాంట్ లోనూ ఇలాంటి నియ నిబంధనలు ఆచరణకు నోచుకోవడం లేదు. కనీసం నిబంధనల మేరకు సిబ్బంది కూడా లేక వ్యాపారులే వర్కర్లుగా కొనసాగుతున్నారు.

**ప్రజల ఆరోగ్యంపై ప్రభావం :** నీరు నిల్వ ఉన్న సమయంలో బాక్టీరియా చేరి మలేరియా, టైఫా వంటి ఎయిడ్ రోగాల బారిన పడ తారు. ప్రధానంగా తాగునీటి ద్వారా ఉత్పన్నమయ్యే బ్యాక్టీరి యా కిడ్నీలపై ప్రభావం చూపుతుంది. అందులో అభివృద్ధి చెందిన ఫంగస్ వలన లివర్, జీర్ణకోశ వ్యాధుల బారిన పడతారు.

**అధికారుల ఉదాసీనత..** ఐఎస్ఐ లైసెన్సులు లేని వాటర్ ప్లాంట్లపై ఎలాంటి తనిఖీలు లేక పోవడంతో యథేచ్చగా సాగుతున్నాయి. మండల రెవెన్యూ శాఖలు, ఉంటాయి. అయితే ఆ శాఖలు ఏవీ ప్లాంట్ల వెట్కపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావి స్తోంది. ఆయా శాఖల్లోని కొందరు వ్యక్తులు కాసుల కోసం కక్కుర్తిగా వ్యవ హరించడం వల్లే ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందని స్పష్టమవుతోంది. ముఖ్యంగా మినరల్ వాటర్ క్యాన్లలో ఫంగస్ పేరుకుపోతున్నా, కనీస శుభ్రత పాటించకుండా రోజూ అదే క్యాన్లలో నీటిని నింపి విక్రయించడంతో ఉదర సంబంధమైన వ్యాధులు విపరీతం అవుతున్నాయి. సాధారణ ఇళ్లకు సరఫరా చేసే నీటికి ప్రజలు కోరుతున్నారు.

**నీరు తాగితే ఒళ్లు గుల్లే..** శుద్ధ జలం పేరుతో రోజూ లీటర్ల కొద్దీ తాగుతున్న. ప్రజలకు తెలియకుం డానే అనారోగ్య సమస్యలు వచ్చి పడుతున్నాయి. నాణ్యతా ప్రమాణాలు లేకుండా నేరుగా బోరు నీళ్లనే క్యాన్లలో నింపడం ద్వారా ఫ్రిజ్లలో కూలింగ్ పెట్టి అమ్మకాలు జరుపుతుండడంతో వాటి నాణ్యతను ప్రజలు గుర్తించలేక పోతున్నారు. దీంతో కాలక్రమేణా ఉదర సంబంధమైన (కడుపు నొప్పి సమస్యలు అధి కంగా ఎదురవుతున్నాయి. ప్రత్యేకించి కలుషిత నీరు తాగడం వలన బ్యాక్టీరి యా చేరి, మలేరియా, టైఫాయిడ్, కడుపులో మంట వంటి సమస్యలు, కీళ్ల నొప్పులు, ఎముకలు, లివర్ పైన ప్రభావం అధికం గా కనిపిస్తున్నది. ప్రస్తుత రోజుల్లో పిల్లల నుంచి పెద్దవారి వరకు అధికంగా గ్యాస్ ట్రబుల్, కడుపులో నొప్పి, మంట సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రుల బాట పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మినరల్ వాటర్ కేంద్రాల్లో నీటి అమ్మకాల నాణ్యతపై దృష్టిసారించి, ప్రజారోగ్యం కాపాడాలని కలసపాడు మండల ప్రజలు కోరుతున్నారు.

## దువ్వూరులో పుట్టా ఆధ్వర్యంలో టిడిపిలోకి వలసలు



దువ్వూరు, మేజర్‌న్యూస్, దువ్వూరు మండలం దువ్వూరు గ్రామానికి చెందిన వైకాపా 1వ వార్డు మెంబెర్ బందేఖాన్ , ముల్ల గఫార్, సాభిర్ ఖాన్, ఇనయతుల్లా ఖాన్, ఖాజాఖాన్, షరీఫ్, ఖాన్ బ్రదర్స్, అల్తాఫ్, మాబు, ఆసిఫ్, సోహైల్, ఓబులేసు, గుళ్ళు మాబు సాబ్, ఫిరోజ్ ఖాన్, మైదుకూరు బాష తదితర 30 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాంబాబు, తాహిర్, గౌస్, నాగరాజు, బాషా, ఖాదర్, చోటు, ఆశీర్వాదం, సురేంద్ర, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సాధ్యం

మొదటిపేజీ తరువాయి



భాగంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అర్.రమేష్ కుమార్ రెడ్డిలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఆనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధే అజెండాగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని తెలిపారు. ప్రజలకు మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేయడమే చంద్రబాబు నైజం, ఎజెండా అని ధ్వజమెత్తారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైయస్ జగన్ గారి పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి మరోసారి వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరామన్నారు. 40 ఏళ్లలో ఎవ్వరికీ సాధ్యంకాని విధంగా కేవలం నాలుగున్నరేళ్ల పాలనలోనే రాష్ట్రాన్ని సీఎం వైయస్ జగన్ అభివృద్ధి చేశారన్నారు. ఈ ఎన్నికల్లో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించి సంక్షేమ పాలనను కొనసాగించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి,మండల వైకాపా మైనార్టీ నాయకులు ఖాదర్ మోద్దీన్ (ఎస్.కె),వైసిపి మండల ఎన్నికల ఇంఛార్జి గడికోట సుదీప్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచలు, ఎంపిటిసి లు,పార్టీ మాజీ ప్రజప్రతినిధులు, పార్టీ పలు విభాగాల శ్రేణులు,వెలిగల్లు , తూముకుంట గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వెలిగల్లులో టిడిపిని వీడి 50 కుటుంబాలు వైఎస్ఆర్ సిపిలోకి చేరికలు.**

మండలం లోని వెలిగల్లులో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డిల సమక్షంలో టిడిపికి చెందిన నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ సిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి లు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాయచోటి నుండి పోటీ చేస్తున్న వైసీపీ అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పివి మిథున్ రెడ్డి ల గెలుపు కు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వైకాపాలో సుబ్బయ్య, శంకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వేమయ్య, రవీంద్రారెడ్డి,మాజీ గండిమ డుగు ఆలయ చైర్మన్ గంగులప్ప, లోకేశ్వర్, బాబా, రెడ్డెప్ప, రమణా రెడ్డి, వెంకట రెడ్డి,మూడే శర్మ నాయక్,షేక్ పీరుల్లా,తమ్ముశెట్టి సుబ్బయ్య,తమ్మిశెట్టి వెంకట రమణ, మాబూ సాబ్, ఇలియాజ్,జగదీష్ నాయక్, హరిప్రసాద్ నాయక్, వేముల రెడ్డెప్ప, వేముల కిరణ్,కరిమిరెడ్డి వెంకట రెడ్డి, రెడ్డిబాబు నాయక్, శ్రీకాంత్ నాయక్, వెంకటేష్ నాయక్, చంద్ర శేఖర్ నాయక్, బాలాజీ నాయక్, వెంకట రమణ నాయక్,రామూర్తి నాయక్,కిరణ్ కుమార్ నాయక్, మహేంద్ర నాయక్, తదితరులు వైకాపాలో చేరారు.

## పుట్టా ను గెలిపించాలని తెదేపా నాయకులు ఇంటింటి ప్రచారం



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీలోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మీని మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా మే 13 న జరిగే ఎన్నికల్లో పుట్టా సుధాకర్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపురం గౌస్. జండాల మహబూబ్ బాషా, కమలాపురం ఫరూఖ్, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సుబ్బయ్య, షేక్ సమీ,అచ్చు కట్ల జిలాన్, టపా ఖాసిం పీరా, హరినాథ్ రెడ్డి, కలెక్టర్ సత్యం, కమలాపురం హబీబుల్లా,టీ స్టాల్ హబీబ్, మిట్టా శ్రీరాములు, పల్లె గంగాధర్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక భౌతిక దాడులు

## మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ప్రజా శ్రేయస్సు కొరకు అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల మద్దతుతో గత ఎన్నికల్లో 151 సీట్లు సాధించి రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు ఎరుగని అఖండ విజయాన్ని అందుకుని ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పై నిన్న జరిగినటువంటి దాడి హేయమైన చర్యగా మున్సిపల్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి అభివర్ణించారు. పులివెందుల పట్టణంలోని మైత్రి లేఔట్ నందు ఆదివారం వైసీపీ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజమని ఈ విధమైన భౌతిక దాడులకు దిగడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన రాబోయే ఎన్నికల్లో 175 కు 175 సీట్లను గెలిచి రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, లక్ష్మి భార్గవి, మురళి, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం జగన్ క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు

కడప అర్బన్ మేజర్ న్యూస్: నగరంలోని బిల్డప్ సమీపంలో ఉన్న కృపా కాలనీ నందు న్యూ నేటివ్ కృపా చర్చిలో పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం ఆరాధన అనంతరం సీఎం జగన్ క్షేమం కోసం సంఘ విశ్వాసులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ విజయవాడ సింగ్ నగర్‌లో గత శనివారం సీఎం జగన్ పై జరిగిన దాడి చాలా బాధాకరమని, ఈ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని బట్టి ఈ ప్రభుత్వానికి ప్రజాదరణ వుందని, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పైనే ఇంతటి దుష్కర్యానికి పాల్పడితే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అని ఆవేదన వ్యక్తంచేశారు ప్రజాస్వా మ్యంలో హింసకు తావు లేకుండా వుండాలని కోరారు భగవంతుడు ప్రతి ఒక్కరిని గమనిస్తున్నాడని, కీడు వెనకాల గొప్ప విజయం వుంటుందని ఈ పాలనలో ప్రజల వద్దకే పాలన వచ్చిందని, పదవులు శాశ్వతమైనవి కావని, ప్రజల చేత మెప్పు పొందుకునే వారి పాలన ఎప్పటికీ వుంటుందని చెప్పారు ఎవరిపైనా గాని ఇలాంటి దాడులు జరగకూడదని, అందరిపై యేసు క్రీస్తు ఆశీస్సులు వుండాలని ప్రార్థించారు ఈ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరగాలని, సీఎం జగన్ కొరకు, పాలకుల కొరకు వారి క్షేమం కొరకు కృపా కాలనీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పి.రవితేజ, గోకారి, ఎ.రవి, దూపం సుధాకర్, అగస్టిన్, శాంతిరాజు భక్తులు పాల్గొన్నారు

# సుదర్శన శర్మకు ఉగాది పురస్కారం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బి సుదర్శన్ శర్మకు ఉగాది పురస్కారాన్ని విశ్వ కర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపికైనట్లు సుదర్శన్ శర్మ విలేకరులకు తెలి పారు ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సంఘ కార్యక్రమాల్లో ఏర్పాటుచేసిన సందర్భంలో విశ్వకర్మ ట్రస్ట్ ఉగాది పురస్కారానికి సుదర్శన శర్మని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ సంద ర్భంగా ట్రస్ట్ సభ్యులు ఘనంగా సుదర్శన్ శర్మను సన్మానించారు.

# అంబేద్కర్ నిజమైన వారసుడు సీఎం జగన్

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయం తి సందర్భంగా కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఆదివారం పులివెందుల పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం అనే పదం గుర్తొస్తే అంబేద్కర్ తప్పకుండా ప్రతి ఒక్కరికి గుర్తు వస్తారని అన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విద్యా ఉద్యోగ ఆర్థిక రంగాలలో వారు అభివృద్ధి చెందాలని ఆలోచించిన మహా నాయకుడు బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అటువంటి మహా నాయకుడి ఆలోచనలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. గత ఐదేళ్ల పరిపాలన చూసు కుంటే సామాజిక న్యాయం అంటే మాటల్లో కాదు చేతల్లో చేసి చూపించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని అన్నారు. అంబేద్కర్ నిజమైన వారసు డిగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఇక నిన్న ముఖ్యమంత్రి పై జరిగిన దాడి పై స్పందిస్తూ ఇది పిరికి పందల చర్య అని అన్నారు. ముఖ్యమంత్రికి వస్తున్న జనాధరణ చూసి ఓర్వలేక ఈ విధంగా దాడులకు తెగబడ్డారని తెలిపారు. విజయవాడలో విశేష జన సమూహం రావడం వల్ల రోడ్ షో నాలుగు గంటలు పాటు జరిగిందని ఇది చూడలేక కొంత మంది దాడికి పాల్పడ్డా రన్నారు. ఇంత జనాదరణ రావడం చరిత్రలో ఇదే అన్నారు. ఈ కార్యక్రమం లో పులివెందుల వైకాపా ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్త కోలాప్రసాద్, రాష్ట్ర నూరుభాష సంఘ చైర్మన్ రసూల్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కో ఆప్షన్స్ సభ్యులు దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడి రమణ, కిషోర్, వైకాపా నాయకులు వీరాంజనేయులు పాల్గొన్నారు.

# సత్తాచాటిన శ్రీసాయిచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడి యట్ ఫలితాల్లో పట్టణంలోని శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థు లు విజయదుందుభి మోగించారని కళాశాల కరస్పాండెంట్ నిర్మల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ,బైపీసీ,ఎంఈసీ విద్యార్థులు అత్యుత్యమ మార్కులు సాధించి తమ కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంచారన్నారు.ఆహ్లాదిత-462,ముస్కాన్ 454,పుతిన్ రెడ్డి -454, ఛాయా కృష్ణ - 445,టి.సునీత-443,ఆదిల్ అహ్మద్ - 436,టి.అయేషా 436,బి.యామిని- 434,సయ్యద్ మరియమ్ - 425,ప్రవీణ్ కుమార్ రెడ్డి-420,పార్థసారధి- 418,నిఖిత రెడ్డి-409, రుహియా ఫీజా - 409,రోషిణి భాను - 406 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు.అదేవిధంగా సి.ఈ.సి గ్రూపు నందు కరిష్మా- 466, నిరూప- 417,ప్రియవర్ధన్ - 407,వర్షిణి-406 హర్షవర్ధన్ నాయక్ 401 మార్కులు సాధించి సత్తాచాటారన్నారు.ఇంతటి ఘనవిజయాన్ని కళాశాలకు అందించిన విద్యార్థులు వారి తల్లి దండ్రులకు మరియు అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.ప్రతి ఏడాది తమ కళాశాల విద్యా ర్థులు మంచి ఫలితాలను సాధిస్తూ తమ కళాశాల ఖ్యాతిని పెంచుతున్నారని కొనియాడారు.భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు చొరవ చూపుతామన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన

– వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,నరేష్ కుమార్ రెడ్డి కితాబు



మదనపల్లె,మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని మదనపల్లి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆరవ వార్డు కౌన్సిలర్ కొండుపల్లి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో గొల్లపల్లి ఆటోస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి ఉదయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మానూజా రెడ్డి, వైస్ ఛైర్మన్ నూర్ అజాం,రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ,కౌన్సిలర్లు బిఏ ఖాజా,సుగుణ ఆంజనేయులు, రహీం, వైకాపా నాయకులు వెలుగు చంద్ర, ముబషీర్ అహ్మద్ హాజ రయ్యా రు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్,నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారత దేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు, బలహీన,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి అమోఘ మన్నారు. డాక్టర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఏపీ ముఖ్యమంత్రి జగన్ పరిపాలన చేస్తున్నారని,బడుగు,బలహీన వర్గాల శ్రేయస్సు కోసం అనేక సంక్షే మ పథకాలు ప్రవేశపెట్టారన్నారు.విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల అతిపెద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయనకు ముఖ్యమంత్రి జగన్ సముచిత స్థానం కల్పించారని గుర్తు చేశారు.

# శిల్పారామం, ఉలిమెల్ల లేక్‌లో అలరించిన నృత్యాలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: శిల్పారామంలో చిన్నారులు చేసిన నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఆదివారం సాయంత్రం యువరాజ కళానిలయం పులివెందుల వారి శిష్య బృందంచే జానపదం మరియు వెస్ట్రన్ నృత్యాలు ప్రదర్శించారు. పట్టణంలోని డా: వైయస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాస్టర్ యువకిషోర్, యువరాజా డ్యాన్సింగ్ స్కూల్, పులివెందుల వారి శిష్య బృందంచే కోలాటం, జానపద వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. బుజ్జి బుజ్జి గణపయ్య బొజ్జ గణపయ్య(కోలాటం), బృందావనమాలి రారా మా ఇంటికి ఒకసారి(కోలాటం), నా అందం చూడు బావయ్యో(జానపదం), నరుడా ఓ నరుడా ఏమి కోరిక, పెళ్లికళ వచ్చేసిందే బాలా పల్లకిని తెచ్చేసిందే బాలా, ఓ...ఆకాశం అమ్మాయైతే నీలా ఉంటుందే నీలా ఉంటుందే, ఈ పేటకు నేనే మేస్త్రీ, పచ్చ పచ్చని పల్లె నీలవేణి(కోలాటం), ఆ కుర్చీని మడతపెట్టి, రఘుకుల తిలక రారా..(కోలాటం), తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల లో నృత్య శిక్షకులు మాస్టర్ యువకిషోర్, మాస్టర్ యువరాజా, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, పరిపాలనా అధికారి సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి పై దాడి హేయమైన చర్య

## ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి,

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సీఎం కావడాన్ని ఎవరు ఆపలేరని అర్థమవు తుంది. అది ఓర్వలేని ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడాలని ఎమ్మెల్సీ డిసీ గోవింద్ రెడ్డి తీవ్రంగా ఖండిం చారు. శనివారం రాత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి మీద జరి గిన దాడికి ఖండిస్తూ పోరుమామిళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీగోవింద రెడ్డి మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సింగ్ నగర్ బస్సు యాత్రలో ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్య అన్నారు. దాడిలో కన్ను పైభా గం తగిలిన రాయి ఒక్క అంగుళం కిందికి తగిలితే నువ్వు కోరుకున్నట్లే జరిగేది చంద్రబాబూ అని మండి పడ్డారు. సీఎం జగన్ బస్సుయాత్ర, సిద్ధం సభలకు ప్రజల నుంచి వస్తున్న విపరీతమైన స్పందన చూసి చంద్రబాబు ఓర్వలేక ఈ తరహా దాడులకు తెరతీశాడని విమర్శించారు. దెబ్బ తగిలినా లెక్కచేయకుండా బస్సు



యాత్రను కొనసాగిస్తున్న జగన్ కు ప్రజాబలం, భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. చంద్రబాబు ప్రజాగళంలో ప్రజలు లేక గళమే మిగులుతున్న పరిస్థితుల్లో ఏదోరకంగా జగన్ బస్సుయాత్ర నిలుపుదల చేయాలనే దుర్మార్గ బుద్ధితో ఉన్న చంద్రబాబుకు భగవంతుడు తగిన శిక్ష వేస్తాడని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్సీ హెచ్చరించారు.

## ప్రపంచ ప్రజ్ఞాశీలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### మున్సిపల్ కమీషనర్ వాసుబాబు



రాయచోటి మేజర్‌న్యూస్: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ ప్రజ్ఞాశీలి అని, నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని మున్సిపల్ కమీషనర్ వాసు బాబు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపల్ శాఖ అధికారులు మాసాపేట బ్రిడ్జి పై ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని పూలతో అలంకరించారు. మున్సిపల్ కమీషనర్ వాసు బాబు,సోషల్ వెల్ఫేర్ డి.డి. జాఖీర్ హుస్సేన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లౌకిక రాజ్య స్థాపనే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్దంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి, వారి ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే వారికి నిజమైన గౌరవమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున,సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెరులకు ప్రాధాన్యత కల్పిస్తాం

### వడ్డెరుల ఆత్మీయ సమావేశంలో రాముడు



రాయచోటి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఎంతోకాలంగా అన్ని రంగాలలో హక్కులు కోల్పోతున్న వడ్డెరులకు ప్రాధాన్యత కల్పిస్తామని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటి నియోజకవర్గ స్థాయి వడ్డెర్ల ఆత్మీయ సమావేశం ఆదివారం అజయ్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశానికి విద్యావంతుల వేదిక నాయకుడు జీవానందం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఏ నిర్మాణాలలోనైనా వడ్డెరుల పాత్ర గణనీయమైనదన్నారు. అయితే వారికి రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడంలో అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం జరగాలన్న, భవన నిర్మాణం జరగాలన్న రోడ్ల నిర్మాణం జరగాలన్న వడ్డెరులు లేనిదే జరిగే పని కాదని అన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల కోసం పుట్టిన పార్టీ అని ముఖ్యంగా వృత్తి పరంగా వడ్డెరులకు ఉన్న హక్కులకు ప్రాధాన్యత ఇస్తామని ఇక మీదట కూడా అన్ని రంగాలలో వడ్డెరులకు సింహభాగాన్ని కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తాను రాయచోటి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రతి మండలానికి రెండు అతిపెద్ద వడ్డెర కాలనీలు కట్టిస్తామని ప్రతి మండలానికి ఒక కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపడతామన్నారు. కాయకష్టం చేసే వడ్డెరులకే క్వారీలు దక్కేటట్లు చూస్తామని వడ్డెరను కష్టాన్ని దోచుకునే విధంగా ఏ కార్యక్రమం తాము చేపట్టమని ఆయన హామీ ఇచ్చారు. వడ్డెరలు ఎక్కువగా ఉండే ప్రతి గ్రామానికి రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**రాష్ట్రాన్ని కాపాడుకుందాం...**

అన్ని రంగాలలో అభివృద్ధి కుంటుపడి అధోగతి పాలైన రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి కులం పైన మతం పైన ఉందని ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక లీగల్ అడ్వైజర్ టి.ఈశ్వర్ అన్నారు. ప్రజాస్వామ్యానికి అర్థం లేకుండా రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తూ రాచరిక పాలనకు దారులు చూపే సొంత వ్యవస్థలను జగన్ ఏర్పాటు చేసుకొని రాజ్యాంగాన్ని ఆవహేళన చేస్తున్నాడని అన్నారు. ఇప్పటికే గత ఐదు సంవత్సరాలలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములు చెరువులు గుట్టలు కొండలు కబ్జాలకు గురై రాష్ట్రంలో దౌర్జన్య కాండ జరుగుతుందన్నారు. వడ్డెరలు వృత్తి పరంగా చేసే పనుల్లో ప్రమాదవశాత్తు చనిపోతే ఐదు లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా ఉండేదని దీనిని జగన్ ప్రభుత్వం రద్దు చేసి అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, న్యాయవాదులు నాగముని, నాగార్జున, ఏఐఎస్ఎఫ్ కోటేశ్వరరావు, బిజెపి యువ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శివ ప్రసాద్, వడ్డెర విద్యా వంతుల వేదిక చంద్రశేఖర్, మారుతి శంకర్ కుంచపు రెడ్డయ్య, చల్లారెడ్డెయ్య బండల శీను, పెమ్మాడపల్లి సర్పంచ్ వాసు సంబేపల్లి మాజీ సర్పంచ్ , నాగే శ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజులు ఖాదర్ బాషా, నాగేశ్వరరావు, దెయ్యాల శీను రాంప్రసాద్, బత్తల రమణ, రామక్రిష్ణ, కోటకొండ రవిశంకర్, వార్డు మెంబర్ రఘునాధ రాయచోటి నియోజకవర్గం లోని ఆరు మండలాల నుండి వందలాది వడ్డెరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కాపు,బలిజలు కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి

ఆహ్వానిస్తామని ప్రకటించారు.పిఠాపురం అభివృద్ధికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1000 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు.2024 ఎన్నికల్లో బిజెపి 370 సీట్లు గెలవాలనే లక్ష్యంగాముందుకు సాగుతోందని చెప్పారు.2029 ఎన్నికల్లో 33శాతం ఎంపీ,ఎమ్మెల్యేలుగా మహిళలు ఉండ బోతున్నారని ఈ ఘనత బిజెపిదే నన్నారు. రానున్న ఐదేళ్లలో భారతదేశాన్ని ప్రపంచంలో మూడవ స్థానంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మోదీ అభివృద్ధి చేయనున్నా రన్నారు.రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని మదనపల్లెలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలిపిస్తే కోటి యాభై లక్షల రూపాయలతో ఎకరా స్థలంలో కమ్యూనిటీ భవనం నిర్మించడంతోపాటు విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు చేసి చదువుకునే విధంగా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. కాపులకు ఎలాంటి సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని చెప్పారు.కాపులు ఎటువైపు మొగ్గుచూపితే ఆవైపే విజయం ఉంటుందని అందుకోసం అందరూ కూటమి అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని కోరారు.జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు కుప్పకూలి పోయాయని అధికారులకు పనులు లేక పక్క రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని ఆరోపించారు.సచివాలయ వ్యవస్థ అధ్వానంగా మారిందని,సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నట్లు చెప్పారు. జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ బలిజలంతా అందరినీ కలుపుకొని ఐక్యతతో ముందుకు పోదామని పిలుపునిచ్చారు. బలిజలకు సరైన ప్రాతినిథ్యం లేకపోవడం వల్ల సంఘాలను ఏర్పాటు చేసుకున్న ఎదుగుదామనుకునే పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు.నేడు జనసేన పార్టీ బలిజల భవిష్యత్తుకుఅండగా నిలిచిందని గుర్తు చేశారు.అధికార వైకాపా రాయలసీమలో కృష్ణదేవరాయల విగ్రహాలను పెడితే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాపునాడు నాయకులు ఆంజనేయులు, బలిజ నాయకులు దారం అనిత, జంగాల శివరాం రాయల్, కత్తి లక్ష్మన్న, రేగడి ప్రసాద్ కుమార్ రాయల్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, మోహన్, రత్నమ్మ,జంగాల వెంకటరమణ, పూల నాగరాజు, మునిగోపాలకృష్ణ, బ్యాంక్ రమణ, గుండా మనోహర్, సంఘం శ్రీనివాసులు, దారం హరి, అమర్ నారాయణ,పెద్ద సంఖ్యలో బలిజ నేతలు మహిళలు పాల్గొన్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యం - బ్రిడ్జిని ఢీకొన్న కారు

### ప్రమాదంలో ఒకరు మృతి



ఖాజీపేట మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆంజనేయపురం సమీపంలో డ్రైవర్ నిర్లక్ష్యముతో ఒక కారు పెన్నా నది బ్రిడ్జిని ఢీకొన్న సంఘటనలో మేడ రవీంద్ర (57) వ్యక్తి మృతి చెందినట్లు ఖాజీపేట సీఐ రామాంజులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం కడపకు చెందిన శ్రీనివాసులు, ఆంజనేయులు ప్రొద్దుటూరు చెందిన మేడా రవీంద్ర లు కడప నుంచి చాపాడులో గల రామేశ్వరం గంగమ్మ జాతరకు పోయి అక్కడి నుంచి ప్రొద్దుటూరు వెళ్లి ప్రొద్దుటూరు నుంచి ఈ ముగ్గురు కడపకు వస్తుండగా మార్గమధ్యంలో డ్రైవర్ నిర్లక్ష్యంగా నడుపుతూ పెన్నా నది బ్రిడ్జిని ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో మేడా రవీంద్ర అక్కడికక్కడే చనిపోగా, గాయపడిన ఆంజనేయులు, శ్రీనివాసులను నేషనల్ హైవే సిబ్బంది సహాయంతో ఖాజీపేట పోలీసులకు సమాచారం ఇవ్వగా గాయపడిన వారిని కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఖాజీపేట సిఐ రామాంజులు తెలిపారు.

## హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఆవోపా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రముఖ హోమియో డాక్టర్ క్రిష్టపాటి శేషపాణి ప్రజలకు వైద్య సేవలు అందించారు. అలాగే ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దాదాపు 110 మంది వరకు ఉచిత హెూమియో వైద్య సేవలు అందజేశారు. ఆవోపా ఆధ్వర్యంలో నిర్వహించబడే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ క్రిష్టపాటి శేషపాణి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరులో అగ్నిమాపక వారోత్సవాలు



మైదుకూరు, మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా మైదుకూరు అగ్నిమాపక కేంద్రం నందు అగ్ని ప్రమాదంలో అమరులైనటువంటి వీర జవాన్ల కోసం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి వాళ్లకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు మున్సిపాలిటీ కమిషనర్ పి.జబ్బార్ మియ, మైదుకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏపీ మస్తాన్‌లు పాల్గొని బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాల వేసి తర్వాత కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు అగ్నిప్రమాదాల పై అవగాహన కల్పించారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్ : అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఆదివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు.దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే 101 కి ఫోన్ చేయాలన్నారు. ఇళ్ల యజమానులు తమ ఇంటి పరిసరాలను పరిశ్రమంగా ఉంచుకొని ఇంటిలోని వస్తువులను అల్మరాలు సెల్పులలో సక్రమంగా ఉంచుకోవాలన్నారు. చిన్నపిల్లలకు లైటర్లు అగ్గిపెట్టెలు టపాకాయలు ఇతర మండే పదార్థాలు ఏవి అందుబాటులో ఉంచవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ అధికారి అనిల్ కుమార్, ఆర్డీవో రంగస్వామి, అగ్నిమాపక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు




వేంపల్లె మేజర్‌న్యూస్: వేంపల్లె అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద స్కూల్ కరెస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, రిట్మైర్డ్ ఎమ్ఆర్ఓ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. అమరులైన వీరులకు నివాళులర్పించారు. అగ్నిమాపక నివారణకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి టి. కృష్ణమూర్తి మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో వేంపల్లె అగ్నిమాపక పరిధిలో 44 అగ్ని ప్రమాదాలు జరిగాయని, రూ. 26 లక్షల ఆస్తినష్టం జరిగిందన్నారు. అలాగే రూ. 67.55 లక్షల ఆస్తిని కాపాడామన్నారు. వేసవిలో ఎక్కువ అగ్ని ప్రమాదాలు జరుగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనేది డెమో నిర్వహించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక హెడ్ కానిస్టేబుళ్లు జగన్నాథ్ రెడ్డి, హరిబాబు, సిబ్బంది ప్రభాకరరావు, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

### ఆర్డీఓ జి.ఆర్. మధుసూదన్



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ కేంద్రాల్లో కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని కడప రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మధుసూదన్ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు.ఆదివారం నగరంలోని గాంధీ నగర్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల విధులకు నియమించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు.. కడప రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మధుసూదన్ అధ్యక్షతన రెండవ రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కడప రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపా తంగా, పారదర్శకంగా జరిపేందుకు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు.. డెమో బ్యాలెట్ బాక్సులు, ఈవిఎం, వివిప్యాడ్ చూపిస్తూ.. వాటి నిర్వహణ ఎలా చేపట్టాలనే అంశాలను పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా వివరించారు

## అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాల విడుదల



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పులివెందుల అగ్నిమాపక కేంద్రములో సబ్ జైలు సూపర్నెంట్ అగ్నిమాపక వారోత్సవాలకి సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అలాగే అగ్ని ప్రమాదంలో అసువులు బాసిన సిబ్బందికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. వేసవి కాలంలో ఎక్కువ అగ్నిప్రమాదాలు జరుగుతూ ఉంటాయి ముందుగానే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇస్తే నష్టం కొద్దిగా తగ్గించవచ్చని సూపర్నెంట్ పేర్కొన్నారు. అదేవిధంగా ఫైర్ ఇంజన్ తో వెళ్లేటప్పుడు అవసరాన్ని గుర్తించి ట్రాఫిక్‌లో కూడా స్వచ్ఛందంగా ట్రాఫిక్ క్లియర్ చేయాల్సిన పరిస్థితి స్వచ్ఛందంగా ట్రాఫిక్ క్లియర్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని బాధ్యతగల పౌరులు ఫైర్ ఇంజన్‌కు దారి ఇవ్వాలని అంతే కాకుండా అగ్ని ప్రమాదం జరిగి చోట ఏదైనా అవసరం పడితే వాలంటరీగా యువకులు పనిచేయాలని అది కూడా అగ్నిమాపక సిబ్బంది సూచనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఇప్పుడు జరుగుతున్న అగ్నిమాపక వారోత్సవాలను ప్రతి ఒక్కరు చూసి అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకొని ఆ విషయాన్ని తెలియని వారికి కూడా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## అవ్వ.. మనవడి పై దాడి



మదనపల్లి క్రైమ్, మేజర్‌న్యూస్ : ఇంటి ముందు అల్లరి చేస్తున్నాడని పొరుగు ఇంటికి చెందిన ఓ వ్యక్తి అవ్వ, మనబడి పై కర్రతో దాడి చేసి తీవ్రం గా గాయపరిచాడు. మదనపల్లి పట్టణం సైదాపేటలో ఆదివారం రాత్రి జరిగిన ఘటనపై బాధితులు ఒకటో పట్టణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పై వివరా లు... సైతాపేటకు చెందిన సుహీబ్ (13), అతని అవ్వ మహబూబ్ జాన్ (60) పై అదే వీధికి చెందిన భాషా సాహెబ్ సుహిబ్ ఇంటిముందు అల్లరి చేస్తున్నాడని కర్రతో తీవ్రంగా చితకబాదాడు. మనవన్ని కొడుతుండగా అడ్డుకో బోయిన మహబూబ్ జానును భాషా సాహెబ్ కర్రతో కొట్టడంతో అవ్వ మన వడు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ బాధితులను జిల్లా ఆస్పత్రికి తర లించి కుటుంబీకులు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు లో ఉందని సీఐ వల్లి భాష తెలిపారు.

# దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర చేస్తున్న నేపథ్యంలో దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పాములూరు గ్రామంలో ఎన్నికల ప్రచార భాగంలో దాడికి నిరసనగా ఆయనతోపాటు జడ్పిటిసి ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ ఆర్. శ్రీనివాసులు, ఎంపీపీ ఎన్.లక్ష్మీ గాయత్రి తదితర వైఎస్‌ఆర్సిపి నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న బస్సు యాత్రకు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక దాడి చేయడం హేమమైన చర్య అని, ఈ ఘటనను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న బస్సు యాత్రకు ఎక్కడ చూసినా విశేషమైన ఆదరణ లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి సివిల్ సప్లై డైరెక్టర్ షబ్బీర్ వల్లి, షాది ఖానా చైర్మన్ షేక్షావలి, బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కులాయప్ప, కటిక చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా, వైఎస్‌ఆర్సిపి నాయకులు భారతి, సల్మా, సాదక్ వల్లి, గంగాధర్ యాదవ్, హబిబుల్లా, రామగంగిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# భార్య గొంతు కోసిన భర్త



మదనపల్లి, మేజర్‌న్యూస్: భర్త భార్య గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన ఆదివారం సాయంత్రం మదనపల్లిలో తీవ్ర కలకలం రేపింది. బాధితురాలు కుటుంబీకులు మదనపల్లి తాలూకా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పై వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొత్తపల్లి పంచాయతీ తాళ్ల సుబ్బన్న కాలనీలో కాపురం ఉంటున్న ఎస్.కె ఫజల్ తన భార్య ఎస్.కె గులాబ్ జాన్ (35) ను భర్త రోజూ మద్యం తాగి వచ్చి చిత్రహింసలకు గురి చేస్తున్నాడని అలిగి అదే కాలనీలో వుండే పుట్టింటికి వెళ్ళింది. దీంతో ఆగ్రహించిన భర్త ఫజల్ అత్తగారి ఇంటిలో ఉన్న భార్య ఎస్కె గులాబ్ జాన్‌ను గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లిదండ్రులు గమనించి వెంటనే ఆమెను చికిత్స కోసం స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. అయితే ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందని సీఐ ఎం, శేఖర్ పేర్కొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవ పోస్టర్లు ఆవిష్కరణ



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : అగ్నిమాపక వారోత్సవాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక లీడింగ్ ఫైర్ మెన్ కృష్ణయ్య, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కృష్ణారెడ్డిలో అన్నారు. ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరు గ్రామాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పొందాల్సిన అవసరం ఉందన్నారు. వేసవి కాలంలో ప్రజలు అగ్ని ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం గతంలో అగ్నిప్రమాదంలో మృతి చెందిన ఉద్యోగులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది గణేష్, వీరభద్రారెడ్డి, చలపతి, మనోజ్ పాల్గొన్నారు.

## ఎన్ని దాడులు జరిగినా జగనే మళ్లీ సీఎం

### అదనపు సమన్వయకర్త విశ్వనాథ్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : విజయవాడ బస్సు యాత్రలో జగన్ పై రాళ్లతో దాడిని నిరసిస్తూ బద్వేలు నియోజకర్గం వైసీపీ అదనపు సమన్వయకర్త విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలో నల్ల బ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డికి వచ్చే ప్రజా స్పందన ఓర్వలేక రాళ్ళ తో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజా స్వామ్య దేశం లో ఈ విధమైనటువంటి దాడులు జరగడం బాధాకరమన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైకము ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీలకు టిడిపి తోనే రాజ్యాధికారం

### ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి



రాజుపాలెం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీలో బీసీలకు పెద్దపీట వేయడం జరిగిందని ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు ఆదివారం సాయంత్రం జయహో బిసి సమావేశాన్ని అరకట వేముల గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ బీసీలకు గత వైభవం మళ్లీ చంద్రబాబు నాయుడుతో సాధ్యపడుతుందన్నారు జరగబోయే ఎన్నికల్లో బీసీలంతా ఏకమై తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు అన్ని రకాలుగా బీసీలకు అండదండలుగా ఉంటామన్నారు సోమాపురం వెలవలి అరకట వేముల గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డికి ఘన స్వాగతం లభించింది వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తోట మహేశ్వర్ రెడ్డి బిసి నేత చల్ల రాజగోపాల్ మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి ప్రతాపరెడ్డి సర్పంచ్ ప్రభావతి జగన్మోహన్ రెడ్డి వెంకట సుబ్బన్న చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీని మరోసారి ఆదరించండి

### ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మున్సిపల్ చైర్మన్ వాకమల రాజగోపాల్ రెడ్డి



బద్వేలు మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గమనించి వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మరియు బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు సురేంద్రనగర్లో ఇంటింటి ప్రచార కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సింగమల వెంకటేశ్వర్లు. యద్దారెడ్డి, వార్డు కౌన్సిలర్ చెన్నయ్య, కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, అనిల్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు సుబ్బారావు, సింగసాని శివయ్య, సుందర్ రామిరెడ్డి, డాక్టర్ శీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని కుట్రలు చేసినా వైఎస్సార్సీపీదే విజయం



వేంపల్లె మేజర్‌న్యూస్: చంద్రబాబు కూటమి ఎన్ని కుట్రలు చేసినా త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి మరోసారి విజయం తథ్యమని మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి ఎమ్.రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ ఆర్. శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీ గాయత్రీలు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాములూరు, అమ్మగారిపల్లి గ్రామాలలో వైసిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి చేపట్టిన సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిపై గడపగడపకు వెళ్లి వివరించారు. మంచి చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. త్వరలో ఎన్నికలు సమీపిస్తున్నాయని అబద్ధపు హామీలు, మాయ మాటలు చెప్పే కూటమి వస్తుందని ప్రజలు చైతన్యం కావాలన్నారు. పాములూరు, అమ్మగారిపల్లి గ్రామాలలో పల్లావెంకటసుబ్బారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, సుబ్బిరెడ్డి లతోపాటు 15 కుటుంబాలు టిడిపి నుంచి వైఎస్ఆర్సిపిలోకి చేరారు. వారికి మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి పార్టీ కండువాను కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బయమ్మ, లక్ష్మిపావని, ఉప సర్పంచులు మధు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెద్ద నాగ సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు రామగంగిరెడ్డి, మస్తాన్ రెడ్డి, రామచెన్నారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పుల్లయ్య, శంకర్, చంద్ర ఓబుల్ రెడ్డి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నిస్సార్ అహ్మద్‌కు ఘన స్వాగతం పలికిన పసుపులేటి చలపతి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఏదైనా కార్యక్రమాలు నిర్వహించడంలో మదనపల్లి మండలం, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిది ప్రత్యేక శైలి. ఆదివారం సాయంత్రం చిప్పిలిలో ఎన్నికల ప్రచారానికి హాజరైన వైకాపా అభ్యర్థి నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, ఏపీ ఎండీసీ చైర్ పర్సన్ షమీం అస్లాం, మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మనూజా రెడ్డి, యువ నాయకులు శశాంక్ రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ, వైస్ చైర్మన్ నూర్ అజాంలకు రెండు టన్నుల అరటిపండ్లతో తయారు చేసిన హారంతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం పసుపులేటి చలపులేటి చలపతి ఆధ్వర్యంలో చిప్పిలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపారని గుర్తుచేశారు.చిప్పిలి ప్రజలు తనపైన చూపించిన అభిమానాన్ని మరువలేనని తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ సంక్షేమ పాలనలో ముఖ్యమంత్రి జగన్ సరికొత్త ఒరవడిని సృష్టించారన్నారు.ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వెనుకడు వేయని ఏకైక నాయకుడు అని కితాబునిచ్చారు. తనతండ్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన లక్ష్యంగా పాలన చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు.ప్రతిపక్ష పార్టీల బూటకపు హామీల వలలో ప్రజలు పడొద్దని సూచించారు. త్వరలో జరుగబోవు ఎన్నికల్లో రాజంపేట ఎంపీగా మిథున్ రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మదులను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తల పాల్గొన్నారు.

## జగన్‌ను బెదించాలనుకోవడం మూర్ఖత్వం

### జగన్ కనుసైగ చేస్తే ప్రతిపక్షం రాష్ట్రంలో తిరగలేదు

### వైకాపా నేత రెడ్యం



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ధైర్యం కు మారు పేరైన ముఖ్య మంత్రి, వైకాపా అధ్యక్షులు వై. ఎస్.జగన్ మోహన్ రెడ్డిని బౌతిక దాడులతో బెదిరించాలనుకోవడం పిరికి పంద చర్య అని, ముర్కత్వం అని వైకాపా నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. విజయవాడ లో జగన్ పై జరిగిన దాడికి నిరసనగా ఖాజీపేట సమీపంలో గల అంబేద్కర్ సర్కిల్ కూడలి వద్ద ఆదివారం అంబేద్కర్ విగ్రహం కు పూల మాల వేసి, నల్ల రిబ్బన్ లు ధరించి వైసిపీ నేతలు నీరసన తెలిపారు. అనంతరం వైసిపీ నియోజకవర్గం సమన్వయ కర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, వైసిపీ నేతలతో కలిసి రెడ్యం మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ సభలు అట్టర్ ప్లాప్ కావడం తో విజయవాడలో జగన్ బస్సు యాత్ర కు జనం చీమల దండులా రావడం తో జగన్ గెలుపు నల్లేరు పై నడక అని తేలడం తో సహించలేక జగన్ పై దాడి చేసారని ఇటువంటి వారికి ఓటు అనే ఆయుధం తో ప్రజలు బుద్ధి చెప్పాలని రెడ్యం కోరారు. జగన్ కను సైగ చేస్తే చాలు టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు రాష్ట్రంలో తిరగలేరని ఆయన హెచ్చరించారు. ఏది ఏమైనా జగన్ ఆధ్వర్యంలో వైసిపీ గెలుపును ఎవరు ఆపలేరని రెడ్యం పేర్కొన్నారు.

## చెన్నుపల్లెలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న ప్రచారం



కలసపాడు మేజర్‌న్యూస్: బిజెపి టిడిపి జనసేన పార్టీల కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంతు ఆధ్వర్యంలో ఆదివారం కలసపాడు మండలంలోని చెన్నుపల్లి గ్రామ పంచాయతీలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా 50 కుటుంబాలు కూటమిలో చేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బిజెపి టిడిపి జనసేన ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో బద్వేల్ నియోజకవర్గంలో బిజెపి తెలుగుదేశం జనసేన పొత్తులో భాగంగా మూడు ప్రధాన పార్టీల కలయికతో ఈ ఎన్నికలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు, పొత్తులో భాగంగా బద్వేలు టికెట్టు బొజ్జ రోషన్నకు కేటాయించినందుకు బిజెపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు, రాష్ట్రంలో తెలుగుదేశం మెజార్టీ సీట్లు సాధించి అధికారం ఏర్పాటు చేస్తుందని, ప్రధాన మంత్రి మోడీ ఆధ్వర్యంలో మరో మారు కేంద్రంలో బిజెపి అధికారం చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర సహాయ సహకారాలతో ఇప్పటికే అమలు చేస్తున్న కేంద్ర పథకాలతో పాటు రాష్ట్రంలో ఉచితంగా పేదలకు అందిస్తున్న ఉచిత ఆహార పోషణ పథకాన్ని కొనసాగిస్తూ రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు రాష్ట్రానికి వస్తాయని ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారని ప్రజలందరూ బిజెపికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు అనంతరం బిజెపి బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాలలో బిజెపి అభ్యర్థి బొజ్జ రోషన్నకు ప్రజల మద్దతు రోజు రోజుకు పెరుగుతోందన్నారు. టిడిపి జనసేన బిజెపి పొత్తు ఫలితంగా ఎన్నికలలో తప్పకుండా విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల టిడిపి అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్టి శ్రీనివాసులు, బి పోరుమామిల్ల మండల టిడిపి నాయకులు చెరుకూరి చెనరాయుడు, నడిపి వెంకట సుబ్బయ్య, మల్లికార్జున్ రెడ్డి కార్యకర్తలు బద్వేల్ నియోజకవర్గ టిడిపి జన సేన బిజెపి నాయకులు కలసపాడు మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపితోనే బిసిల అభివృద్ధి సాధ్యం

### బీసీ మండల ప్రధాన కార్యదర్శి డక్కారమేష్



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ బీసీ మండల ప్రధాన కార్యదర్శి డక్కారమేష్ తెలిపారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసిల పార్టీ, టిడిపి పుట్టిందే బీసీల కోసమని, ఆర్థికాభివృద్ధికీ ఎంతగానో కృషి చేసిందన్నారు. దివంగత ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు బీసిలకు పెద్ద పీట వేసి, సముచిత న్యాయం, స్థానం కల్పించారన్నారు. బీసీలు ఆర్థికంగా ఎదగాలనేదే టిడిపి లక్ష్యమని, అందు కోసం బీసీ సబ్ ప్లాన్ తీసుకొచ్చిందన్నారు. టిడిపికి వెన్నెముక బీసిలే అన్నారు. వైకాపా ప్రభుత్వంలో బీసీలకు ఆదరణ కరువైందన్నారు. కల్లబొల్లి మాటలు, అధికారంలేని పదవులను కట్టబెట్టి కాలయాపన చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు బీసీ సోదరులంతా ఐక్యతతో కృషి చేయాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే బీసిలకు రక్షణ చట్టం అమలు చేయడం జరుగుతుందన్నారు. బీసీల సంక్షేమాభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనేనని అభిప్రాయపడ్డారు.

## జగన్‌పై దాడి అమానుషం

### పుల్లంపేటలో వైసిపి నేతల నిరసన



పుల్లంపేట, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి పై శనివారం జరిగిన దాడి అమానుషం అని వైసిపి మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్ తెలియజేశారు. ఆదివారం స్థానిక బైపాస్ నందు వైసిపి శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముస్తాక్ మాట్లాడుతూ ప్రజా నాయకుడికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక దాడులు చెయ్యడం దుర్మార్గమని,ఇలాంటి చర్యలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, తాము దాడులు చెయ్యడం మొదలు పెడితే తట్టుకోలేరని రాజకీయంలో ప్రజల తీర్పు కోసం ప్రయత్నం చెయ్యాలి గాని ఇలా దాడులకు పాల్పడడం తగదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బీసీలే తెలుగుదేశంపార్టీకి వెన్నముకలాంటివారు

### టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక మునిసిపల్ పరిధిలో దొరసానిలపల్లె రోడ్డు నందు భావనారుషి దేవాలయం కళ్యాణమండపములో నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వందరాజులరెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలే తెలుగుదేశంపార్టీకి వెన్నముకలాంటివారని బిసిలను అన్నివిధాలుగా అభివృద్ధికి తోడ్పడె పార్టీ తెలుగుదేశమని వచ్చే ఎన్నికలలో కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, బిసి నాయకులు చల్లా రాజగోపాల్, పల్లా శంకర్ నారాయణ, తాటిశ్రీనివాసయాదవ్, బొర్రా రామాంజనేయులు, వెంకటకొండయ్య, కోఆర్డినేటర్ చక్రధర్, వేణుగోపాల్, వద్దిబాలుడు, అమిర్, బాలవీరయ్య, బాలయ్య, సుబ్బారావు, ఖలీల్ జనసేన జిలాన్, బిజెపి నాయకురాలు శివకళ్యాణి, సుంకర వేణుగోపాల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరు ఉత్సాహం చూపి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పిలుపునిచ్చారు. ఆదివారం బి. కొత్తకోట మండలం, గట్టు గ్రామంలో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని మంచి నాయకత్వ లక్షణాలు గల వ్యక్తిని ఎన్నుకోవాలన్నారు. ఈసారి అన్నమయ్య జిల్లాలో వంద శాతం ఓటింగ్ శాతాన్ని పెంచాలనే ఉద్దేశంతో ఓటర్ల చైతన్య కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక భద్రత కల్పించడం జరిగిందన్నారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంతంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సున్నితమైన, అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేస్తామని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అన్నారు. ఎన్నికల్లో అలజడులు సృష్టించిన, ప్రోత్సహించిన, పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. అనంతరం కర్ణాటక సరిహద్దు తానా మిట్ట వద్ద ఉన్న చెక్ పోస్టులను వారు పరిశీలించారు. చెక్ పోస్ట్ ల వద్ద పగద్బం దీగానిగా నిఘా ఉండాలని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఎన్నికల నిర్వహణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు



కొండాపురం మేజర్‌న్యూస్ : కొండాపురం మండలం చౌటుపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెల్లాల రామ లింగేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి ల కుమార్తె వెల్లాల లిఖితారెడ్డి ఇంటర్ ప్రథమ ఏడాది ఫలితాల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించినట్లు తెలిపారు. విజయ వాడలోని శాస్త్ర విద్యాసంస్థల్లో లిఖితారెడ్డి ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు 465 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించారు. దీంతో గ్రామస్తులు మండల ప్రజలు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన లిఖితను అభినందించారు.

## 17 నుంచి రాజంపేటలో రామాయణ సప్తాహం కార్యక్రమాలు

రాజంపేట, మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ బుధవారం నుంచి వారం రోజులపాటు రామాయణ సప్తాహం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుండి ఈ ధార్మిక ఉపన్యాస కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా 17న బుధవారం శ్రీరామనవమి - ప్రాధాన్యతను గురించి ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, 18న గురువారం శ్రీరాముడు - ధర్మ స్వరూపుడు అనే అంశంపై అరవ రమణయ్య, 19న శుక్రవారం రామాయణం - సీతా చరిత్ర గురించి విద్వాన్ కొత్త నరసింహులు, శనివారం రామాయణం - జాతికి సందేశం అనే అంశంపై విద్వాన్ పసుపులేటి శంకర్, 21న ఆదివారం రామాయణం - ఇంటింటి కథ అనే అంశంపై నాయన పల్లి జయన్న, 22న సోమవారం రామాయణం - రామరాజ్యం అనే అంశంపై విద్వాన్ కొత్త నరసింహులు, 23న మంగళవారం చివరి రోజున రామాయణం - సేవాధర్మంపై ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణలు ధార్మికోపన్యాసాలు చేయనున్నారని గోపి బాబు తెలిపారు. కావున భక్తులు విరివిగా విచ్చేసి ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమూహ దేవాలయాల ఈవో జి.కొండారెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఆయన చెప్పారు.

## డా. బి.ఆర్.అంబేద్కర్ కు సిపిఎం నివాళి

మదనపల్లె మేజర్‌న్యూస్ : కుల నిర్మూలన, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడడమే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని సిపియం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి దళితులు, మహిళలు, అణగారిన వర్గాలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుల నిర్మూలనకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో మనువాదాన్ని పునరుద్ధరించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలను ఉపయోగించుకుని మనువాద కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో మనువాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో సిపిఎం భాగస్వామ్యం అవుతుందని భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నదని అన్నారు.

## సుండుపల్లి లో బిజెపి ప్రచారం

సుండుపల్లి, మేజర్‌న్యూస్ : సుండుపల్లి బిజెపి ప్రచార రథంను రాజ రామరావు ప్రారంభించారు బిజెపి పార్టీ అగ్రహారంలో ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బిజెపి పార్టీ బలపరిచిన రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి కోరారు మాట్లాడుతూ 150 ప్రభుత్వ పథకాలును అత్యంత పారదర్శకంగా అవినీతి రహితంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా రామారమి 33 లక్షల కోట్ల రూపాయల సమాజంలో అత్యంత పేద, మధ్య తరగతి వర్గాలు మిగిలిన వివిధ వర్గాలవారికి అందించి తద్వార అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాని సరైన నిర్వచ తెలియజేసిన ఘనత నరేంద్ర మోడీ సారధ్యంలోని బిజెపి ప్రభుత్వంకు చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ నుండి చుండుపల్లి మండల అధ్యక్షుడు నాగరాజ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుబ్బరాజు, బిజెపి మండల మహిళా నాయకురాలు శ్రీమతి అరుణ, ఉపాధ్యక్షులు రెడ్డయ్య ఆచారి. కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుబ్బరామ రాజు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ , సీనియర్ నాయకులు గోపాల్ రాజు, సత్యం నాయుడు, గాలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: స్థానిక కోర్టు బార్ అసోసియేషన్‌లో ఆదివారం పబ్లిక్ ప్రాశికూటర్ బండేల ఓబులేసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాది కొండా రెడ్డి, న్యాయవాదులు బాలాజీ, సుమంత్ కుమార్, దినేశ్ లు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో ఇబ్బంది పెడుతున్న వ్యక్తిపై కేసు నమోదు

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం చిన్న కప్పలపల్లె గ్రామానికి చెందిన పోలు బోయిన లక్ష్మీదేవి వయస్సు 17 సం"లు అను మైనర్ అమ్మాయి ను పోరుమామిళ్ల పట్టణం ఎస్టీ కాలనీకి చెందిన ఆర్టీసీ డ్రైవర్ మస్తాన్ వలి ప్రేమ పేరుతో ఇబ్బంది పెడుతూ ,చెడుగా ప్రచారం చేస్తున్నాడని ఆమె తల్లి పోలుబోయిన రమణమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి పాటుపడుతా : ఎమ్మెల్యే



రాజుపాళెం మేజర్‌న్యూస్ : అయ్యవారిపల్లె గ్రామ అభివృద్ధికి పాటుపడడమే కాకుండా వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలకు అండదండగా ఉంటానని ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు ఆదివారం సాయంత్రం అయ్యవారిపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుంచి గజ్జల భాస్కర్ ఆయన అనుచరులు ఎమ్మెల్యే రాచమల్లు సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆ గ్రామంలోని మహిళలతో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడారు ఇప్పటికే జగనన్న చెప్పిన హామీలన్నీ నెరవేర్చాడని వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయితేనే పేదల కష్టాలు తీరుతాయి అన్నారు. ముందుగా ఎమ్మెల్యే రాచమల్లు సోదరుడు కిరణ్ కుమార్ రెడ్డి కొట్టాల అయ్యవారిపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, కొట్టాల రంగారెడ్డి రవీంద్ర. గోవర్ధన్ రెడ్డి, గౌతమ్‌రెడ్డి, బలరామిరెడ్డి శ్రీధర్, మధుసూదన్ రెడ్డి వెంకటరెడ్డి జగదీశ్ రెడ్డి జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు

## తొగటవీర క్షత్రియులు ధర్మం వైపు నిలవాలి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : గొప్ప చరిత్ర కలిగిన తొగటవీర క్షత్రియులు ధర్మం వైపు నిలవాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక తొగటవీర క్షత్రియ కళ్యాణమండపములో నిర్వహించిన తొగటవీర క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహిషాసుర సంహారం లో అమ్మవారికి సహాయంగా నిలిచిన వారు తొగటవీర క్షత్రియులని, ఆ తల్లి స్వయంగా వారికి కుల దైవంగా నిలిచిందని, పరమేశ్వరుడు వీరి పోరాట పటిమ చూసి నేత వృత్తిని వీరికి కులవృత్తి గా అప్పగించారని వివరించారు. ప్రస్తుతం చంద్రబాబు తిరిగి అధికారం లోకి రాకుండ తొగటవీర క్షత్రియులు వైసీపీ వైపు నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొగటవీర క్షత్రియ ప్రముఖులు బండారు రఘురామయ్య, పల్లా శేషయ్య, బండారు సూర్యనారాయణ, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ ప్రజాప్రతినిధులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



చెన్నూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రామనపల్లె హరిజనవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు గురయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షుడు గురయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు.అన్ని వర్గాలు సంక్షేమం కోసం పోరాడిన యోదుడన్నారు.ప్రభుత్వ ఫలాలందరికి చెందాలని, సామాజికంగా,ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించడంతో నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సుమన్, బాలకృష్ణ, సుబ్బారాయుడు, వెంకట రమణ, రామయ్య,శివ,రాజేష్ గ్రామ ప్రజలు పాల్గొని నివాళులార్పించారు. అనంతరం మండలంలోని ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో 133వ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆదివారం రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.అర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి,ఎంపిటిసి నిరంజన్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, పండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చిన వైఎస్సార్సీపీని గెలిపించండి



గోపవరం మేజర్ న్యూస్: ప్రజలే సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తూ అహర్నిశలు ప్రజల అభివృద్ధి కోసమే పాటుపడే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి గెలిపించాలని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు గోపవరం పెద్దపోరుపల్లె బేతాయపల్లె పంచాయతీ పి.పి.కుంట గ్రామంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి రెడ్డి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థురాలు సుధమ్మను ఎం.పీ.అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించామని గ్రామాల్లోనే గ్రామ సచివాలయాలు విలేజ్ హెల్త్ క్లినిక్ లను నిర్మించిన నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందించామని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో కోట్ల రూపాయలతో ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని వివరించారు. అమ్మ ఒడి విద్యా దీవెన ద్వారా తల్లుల ఖాతాల్లో డబ్బు చేశామని తెలిపారు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసి ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, బ్రాహ్మణపల్లిసర్పంచ్ రమణారెడ్డి, మల్లంకొండ చైర్మన్ గోవిందరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సిద్దు వెంకట సుబ్బారెడ్డి, సింగల్ విండో చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, గాజులపల్లి హరికృష్ణరెడ్డి, సర్పంచ్ శ్రీనాథ్, జేఏసీ కన్వీనర్ పుల్లయ్య, కుప్పాల శ్రీరాములు, జిల్లా కార్యదర్శి యూత్ కార్యదర్శి నరసింహారెడ్డి, సాంబశివారెడ్డి,ఏ.పీ.ఐఐసి స్టేట్ డైరెక్టర్ ప్రభాకరరెడ్డి, రవీంద్రారెడ్డి, చెంచిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నేడు మల్లూరు సర్పంచ్ ఆధ్వర్యంలో 200 మంది టీడీపీలో చేరిక

చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్న మండెం మండలంలోని మల్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అయినటువంటి దేవపట్ల నజీర్ ఆధ్వర్యంలో సోమ వారం అనగా నేడు 200 మంది తో వైసిపి నుండి టిడిపిలో చేరుతున్నట్లు ఆయన ఒక ప్రకటన ద్వారా విలేకరులకు తెలిపారు ఈ సమావేశా నికి మండలంలోని ప్రతి ఒక్కరికి టిడిపి నాయకులకు కార్యకర్తలకు జనసేన బిజెపి ప్రతి ఒక్కరికి ఆహ్వానం ఉంటుందని ఆయన తెలియజేశారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేలు మేజర్ న్యూస్: ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు ఆదివారం నెల్లూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో అంటరాని నిరుపేదలుగా ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు,భారతదేశంలోని సర్వ మానవ సమానత్వం కొరకు, వివక్ష లేని సమాజం కొరకు కృషిచేసిన మహాను భావు లని అన్నారు జయంతి కార్యక్రమానికి బద్వేల్ పట్టణంలో కులమతా లకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు హాజరై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాల్గొని ఆయనను స్మరించుకొని ఘన నివాళులర్పించుకొనడం నివాళు లు అర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాక మల్ల రాజగోపాల్ రెడ్డి, సగర కార్పొరేషన్ చైర్ పర్సన్ గానుపెంట రమణమ్మ, గిద్దలూరు నియో జక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు బంగారు సీనయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సింగమాల వెంకటేశ్వర్లు, యద్ధారెడ్డి, సుందర్ రామిరెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ నెంబర్ చింతలచెరువు నారాయణ, ఉప్పులూరు మునయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని నాటకాలాడినా జగన్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

### నంద్యాల కొండా రెడ్డి




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఎన్ని నాటకాలాడినా జగన్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలుగుదేశంపార్టీ నాయకులు నంద్యాల కొండారెడ్డి అన్నా రు. ఆదివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మీద గులకరాయి దాడి కోడికత్తి 2.%వా% వర్షన్ అని, కేవలం సానుభూతి ఓట్ల కోసమే ఈజగన్నాటకం అని విమర్శిం చారు. దాడి జరిగిన సమయంలో విద్యుత్ అంతరాయం ప్రభుత్వమే భాధ్యత వహించాలని తెలిపారు. వ్యవసాయం చేసే రైతుకు పొలంలో జరిగే గాయం మాత్రం కూడా జగన్‌కు తగలలేదని, దీనిని కూడా రాజకీయాలకు వాడుకోవ డం సరికాదన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలని, ప్రజలంతా అన్ని గమని స్తూనే ఉన్నారని, వారు రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఒక ముఖ్యమంత్రిపై దాడి జరిగితే సెక్యూరిటీ కాపాడలేదని, ముఖ్య మంత్రిగా తనను తాను కాపాడుకోలేని వ్యక్తి ఇక రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడగలరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండలం మాజీ జెడ్పిటిసి తోటా మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మైదుకూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పాలా భిషే కం తో పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఎస్సీ జన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివకృష్ణ, ఎంఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు కేఎన్ రాజు మాట్లాడుతూ సామాజిక సమానత్వం, మహిళాభ్యుదయం, కార్మిక సంక్షేమం తో పాటు అత్యున్నతమైన స్ఫూర్తితో భారతదేశ రాజ్యాంగం రచించిన నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గారని వారన్నారు కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జ్ యాడికి రమేష్ మాదిగ, ఎంఎంఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగిపోగు లక్ష్మీదేవి, బాలయ్య, ఓబయ్య, రమణ, రాజులతో పాటు ఏసీ జనసేన రాష్ట్ర అధ్యక్షులు పెద్దరాజులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక కోర్టు బార్ అససియేషన్ లో ఆదివారం పబ్లిక్ ప్రాసికూటర్ బండేల ఓబులేసు ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా డాక్టర్ బి. ఆర్. అంబే ద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కొండారెడ్డి, న్యాయవాదులు బాలాజీ, సుమంత్ కుమార్, దినేశ్ పాల్గొన్నారు.

## దాడులు చేపించాల్సిన అవసరం మా నాయకుడికి లేదు



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్ 14: ములకల చెరువు టిడిపి పార్టీ కార్యాలయం లో ఆదివారం తంబళ్లపల్లి నియో జకవర్గ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాయకులు లోకేష్ బాబు పై పెద్దిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. పెద్దిరెడ్డి రాళ్ళ దాడి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. రాళ్ళదాడి కోడి కత్తి అవన్ని వైకాపా అరాచక ఆలో చనలే. సిద్ధం సభలకు డబ్బులు ఇచ్చినా జనాలు రావడం లేదని మరో కొత్త డ్రామాలు మొదలు పెట్టారు. మీ అరాచక పాలనకు కాలం చెల్లింది. ప్రజలు మీకు బుద్ది చెప్పే సమయం ఆసన్నమైంది. మా అధినాయకులు నారా చంద్ర బాబు నాయుడుని కానీ లోకేష్ బాబు ని కానీ విమర్శిస్తే సహించేదిలేదు ఒక్క పెద్దిరెడ్డి నే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఓటు అనే ఆయుధంతో సిద్దంగా వున్నారు మీ వైకాపా నాయకులను సాగనంపటానికీ సిద్దంగా వుండాలి అని, ఎవరు ఎన్ని డ్రామాలు ఆడిన ఈ సారి మీ అరాచక పాలనకు చరమగీతం పాడటానికి సిద్దంగా వున్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఒక్క అవకాశం ఇచ్చి ఎంత పెద్ద తప్పు చేశామా అని బాధపడుతున్నారు. తప్పకుండా రానున్న ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్తారు అని అన్నారు.

## సీఎం జగన్ పై రాళ్లదాడి హేయమైన చర్య

### ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి



మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై జరిగిన రాళ్ళ దాడి సంఘటన హేయమైన చర్య అని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం ప్రచారంలో భాగంగా పెద్దపల్లి సమీపంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల హృదయాలను చూరగొన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి జనం నీరాజనం పడుతుంటే భరించలేక ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడడం దారుణం అన్నారు. రాష్ట్రంలో ప్రజల నుంచి జగన్ కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు,ఈ ఎన్నికలలోను గెలవలేమన్న అక్కసుతో నే రౌడీమూకలతో రాళ్ళ దాడి చేయించడం సిగ్గుచేటన్నారు. ఇది ప్రజా స్వామ్యం లో మంచి పద్ధతి కాదన్నారు. దాడి చేసిన వారినీ గుర్తించి అందుకు బాధ్యు లైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రాజం పేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్రపరెడ్డి అజంత రాణి, జిల్లా సంయుక్త కార్య దర్శి ఆరంరెడ్డి,మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, జడ్పిటిసి ఇస్మాయిల్, ఎంపీటీసీలు, సర్పంచులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆదివారం నిమ్మనపల్లె నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు, రాజంపేట పార్ల మెంటు అధికార ప్రతినిధి ఆర్ జె వెంకటేష్ నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చట్టాలు రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు.

## షాజహాన్ బాషాకు అపూర్వ స్వాగతం

### – పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రజారంజక పరిపాలన కావా లంటే టిడిపిని ఆశీర్వదించా లని ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా పిలుపు నిచ్చారు. ఆదివారం పోతబోలు గ్రామంలో గడపగడప కార్య క్రమం లో పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ ఖాదర్ ఖాన్,వెంకటేష్ ఆధ్వర్యంలో భారీఎత్తున స్వాగతం పలికారు.షాజహాన్ భాష మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కావాలంటే రైతు భూములు రైతులకు నిలవాలన్న బడుగు,బలహీన మైనార్టీలకు వృధాకు పెన్షన్ అందాలన్నా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కావాలన్నా ప్రతి మహిళ ఆలోచించి టిడిపికి ఓటు వేయాలని నల్లచట్టాలను పారదోలాలంటే ఒక అవకాశం ఇవ్వాలన్నారు.లక్షల కోట్లు దోచుకున్న డబ్బును ఇళ్లకు వచ్చి వైసిపి నాయకులు మీ దగ్గరకి తెచ్చి ఇస్తారని,ఆ డబ్బును తీసుకొని సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.మదనపల్లి మెడికల్ కాలేజ్ నిర్మించిన అనంతరం మదనపల్లి యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, మదనపల్లి జిల్లా అయిన వెంటనే వెయ్యి ఉద్యోగాలు వస్తాయని,అందులో ప్రాముఖ్యత స్థానిక గ్రామస్థాయి యువత కేటాయిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాదెండ్ల విద్యాసాగర్,సంఘం హరి, నాదెండ్ల శివన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

## ఉమ్మడిపార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్‌న్యూస్ : ఆదర్శనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా కితాబు నిచ్చారు. ఆదివారం బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు.వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి సుదీర్ఘ కాలం ముసాయిదా కమిటీతో కలిసి అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించారు. భారతీయులను చైతన్య పరిచేందుకు ఆయన అనేక గ్రంథాలను రచించాలన్నారు.ముఖ్యంగా సమాజంలో అసమానతలను రూపుమాపడానికి మూక్ నాయక్ గ్రంథాన్ని రచించాలన్నారు.అంతటి మహనీయుడిని మనం స్మరించు కోవడం గర్వంగా ఉందన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.మస్తాన్,నాగూర్ వలి,షంషీర్,పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట్రమణారెడ్డి,డ్యాన్స్ రెడ్డెప్ప, సుధాకర్,ఇంతీయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్ర గాయాలు



నిమ్మనపల్లె మేజర్‌న్యూస్: నిమ్మన పల్లిలో జరిగిన రోడ్డు ప్రమా దంలో ఓ రైతు తీవ్రంగా గాయపడ్డాడు. వెంగళ వారిపల్లికి చెందిన రైతు నరసింహులు (49) బైకులో సొంత పని మీద మదన పల్లికి వచ్చాడు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా, మార్గమధ్య లోని బుచ్చిరెడ్డిగారిపల్లె వద్ద ఎదురుగా వస్తున్న వాహనం బైకును ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడగా బాధితున్ని ఆస్పత్రికి తరలించారు.

# రాజ్యాంగ రచయితకు ఘన నివాళి

## అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: రాజ్యాంగ రచయితకి పులివెందుల నియోజక వర్గ అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ భీమ్ రావ్ 133 వ జయంతి సందర్భంగా పట్టణంలోనీ కడప రోడ్ పాత బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి తెదేపా ఎస్సీ ఎస్టీ నాయ కులతో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం అభ్యున్నతి కోసం మన దేశ మేధావులు అందరూ కలిసి రాజ్యాంగ సభ గా ఏర్పడి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ఒక ఉన్నత నియమ నిబంధనలు కలిగిన రాజ్యాంగంను తయారు చేయడంలో వారి కృషి మరువలేనిది అన్నారు. పెద్దలు అందరు క్రోడీకరించిన అంశాలు అన్నింటినీ ఒక తాటి పైకి తెచ్చి ఒక పుస్తక రూపంలోకి తెచ్చిన గొప్ప మేధావి భీమ్ రావ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : ఎంపిపి

వేముల. మేజర్‌న్యూస్: జగన్ పై దాడిని ప్రజలు ఓటు అనే ఆయుధం తో బుద్ధి చెప్పాలి అని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు. వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ధైర్యం కు మారు పేరు అని, అటువంటి మా నాయకుడుని బౌతిక దాడులతో బెదిరించాలనుకోవడం పిరికి పంద చర్య అని మండిపడ్డారు. జగన్ పై జరిగిన దాడినీ వారు ఖండించారు. టీడీపీ, జనసేన, బీజేపీ సభలు ప్లాప్ కావడంతో విజయవాడలో జగనన్న బస్సు యాత్రకు విజయవంతం కావడంతో వైఎస్ఆర్సీపీ గెలుపు నల్లేరు పై నడక అని తేలడంతో సహించలేక జగన్ పై దాడి చేసారని ఇటువంటి వారికి ఓటు అను ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పాలని వారు పేర్కొన్నారు.

# బద్వేలు మేజర్ న్యూస్: గెలుపే లక్ష్యంగా సార్వత్రిక ఎన్నికలకు కూటమినేతలు కార్యకర్తలు సిద్ధం కావాలి

బద్వేలు, మేజర్‌న్యూస్ : బిజెపి టీడీపీ జనసేన కూటమి నేతలు కార్యకర్తలు ముందుకు సాగాలని నియంతృత్వ జగన్ పాలనకు చరమా గీతం పాడాలని జనసేన జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా ఉండాలన్నారు. ఆదివారం స్థానిక నెల్లూరు రోడ్డులోని రాఘవేంద్ర కళ్యాణ మండపంలో జనసేన పార్టీలో వైసిపి నుంచి చేరిన 300 కుటుంబాల వారి ప్రతినిధులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్వంసానికి సంక్షేమ ముసుగు వేసి ప్రజలను మభ్యపెట్టి హత్య రాజకీయాలతో కోడి కత్తి డ్రామాలత గద్దె నెక్కిన జగన్మోహన్ రెడ్డి ప్రజా పరిపాలనను హస్త వ్యవస్థగా మార్చి అభివృద్ధిని అటకెక్కించడని ఏదేవా చేశారు.బిజెపి జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ దేశం ప్రగతి పథంలో దూసుకెళ్తుంటే కక్షపూరిత రాజకీయాలు చేస్తూ మూడు రాజధానుల పేరుతో మభ్యపెట్టి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్నిఅదోగతి పాలు చేశారని ఆరోపించారు బద్వేలు టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి మాట్లాడుతూ దొపిడి లక్ష్యంగా సాగిన వైసిపి పాలనలో ఇసుక నుంచి మద్యం దాకా ఎన్నో కుంభకోణాలు వెలుగు చూశాయని నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి జేబులు నింపుకోవడంలో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి దోపిడీదారులకు ఆదర్శప్రాయుడు అయ్యాడని తెలిపారు బిజెపి పార్లమెంటు కార్యదర్శి బొమ్మన సుబ్బరాయుడు మాట్లాడుతూ అభివృద్ధి నిరోధక వైసీపీని గద్దె దించేందుకు ప్రగతిశీల పార్టీలన్నీ కూటమిగా ఏర్పడి చేస్తూన్న ఈ పోరాటంలో నియంతలకు ఓటమి తప్పదని ప్రజాస్వామ్యానికి పట్టంకటే విధంగా తమ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. పార్లమెంట్ మరియు అసెంబ్లీకి కూటమి బలపరిచిన నేతలను గెలిపించండి వైసీపీ నుంచి జనసేనలోకి చేరిన నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి బద్వేలు టిడిపి



ఇంచార్జ్ రితేష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి బలపరిచిన అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోషన్న ను పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా ప్రజలు అసలైన ప్రజాస్వామ్యాన్ని అధికారం లోకి తీసుకురావాలని ఆర్థిక ఉగ్రవాదానికి అడ్డుకట్టవేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పనిచేసి రాష్ట్ర దేశ ప్రగతికి పాటుపడాలని పేర్కొన్నారు.జనసేన పార్టీ సీనియర్ నాయకులు తుడిమెళ్ళ మురళి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బద్వేలు జనసేన పిఓసి ఎస్. రమేష్ బలిజ సంఘం అధ్యక్షులు దద్ధం వెంకటేశ్వర్లు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య బాసి కాయల శీను చిన్న సుబ్బారావు దద్దమ్మ నాగార్జున లాయం చిన్న జిల్లా అధికార ప్రతినిధి విశ్వనాథ్ కమిటీ అధ్యక్షులు బోరెడ్డి నాగేంద్ర ప్రధానకార్యదర్శి సాయి స్వరూప్ కమిటీ ఉపాధ్యక్షులు భరత్ కుమార్ కార్యదర్శి నాగరాజు చార్లెస్ అజయ్ తరుణ్ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడి కార్యదర్శి ఫ్రాన్సిస్ జన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాదరణ చూసి ఓర్వలేక రాళ్ల దాడి వైసీపీ నాయకులు



చెన్నూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక రాళ్లతో దాడి చేస్తున్నారని మండల వైసీపీ నాయకులు పేర్కొన్నారు.మండలంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల వైసీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి బస్సు యాత్రలో జగన్మోహన్ రెడ్డి పై జరిగిన రాళ్ల దాడిని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బస్సు యాత్ర ద్వారా వచ్చే ప్రజాదరణ చూసి ఓర్వలేక రాళ్ల దాడి చేయించడం చాలా హేయమైన చర్య అన్నారు.జగన్మోహన్ రెడ్డి రాకతో అశేష జనావాహిని ఆయనకు అడుగడుగునా నీరాజనం పట్టారని ఇది చూసి ఓర్వలేక దాడి చేయించడం పిరికిపంద చర్యగా భావిస్తున్నామని తెలియజేశారు.ప్రజాస్వామ్యా పద్ధతిలో ఆయన చేస్తున్నటువంటి బస్సు యాత్రకు ఎక్కడ చూసినా మహిళలు, ప్రజలు,కార్యకర్తలు బ్రహ్మరథం పడుతున్నారని అది కొందరు జీర్ణించుకోలేక ఉన్నారని.ప్రజల ఆశీస్సులు వల్ల ఈ దాడి నుంచి సురక్షితముగా బయటపడటం అనేది ఆయన ప్రజలకు చేస్తున్నటువంటి సేవ సంక్షేమ ఫలాలే ఆయనకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజా మద్దతుతో జగన్మోహన్ రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని అశభావన్నీ వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్మూర్తి,రాష్ట్ర నాయకులు ఆర్ వి ఎస్ ఆర్,టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి,మైనారిటీ నాయకులు అన్వర్,అబ్దుల్ రబ్,జుమాన్,సాదిక్,గుమ్మల మధుసూదన్ రెడ్డి,జేసీఎస్ శ్రీనివాసరాజు,నిరంజన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,సర్పంచ్ వెంకటసుబ్బయ్య,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు

మదనపల్లి మేజర్ న్యూస్ : పుంగనూరు సుగాలిమిట్టపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం.. పుంగునూరు మండలం, సుగాలిమిట్టపై బస్సు కోసం వేసి ఉన్న ఓ వ్యక్తిని, గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితిలో ఉన్న బాధితుణ్ని స్థానికులు 108లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు.

# పోలింగ్ కేంద్రలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు



పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ : పెద్దమండ్యం మండలంలోని కలిచెర్ల పంచాయతీలోని 93,95,96 పోలింగ్ కేంద్రంలను అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ.బి కృష్ణారావు ఆదివారం సాయంత్రం తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు 2014 సంవత్సరంలో జరిగిన వివరాలును అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలును గురించి విచారిస్తున్నారు. అనంతరం కేంద్రసాయుధ దళాలతో ఫుట్ మార్చ్ నిర్వహించారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయవచ్చని, గ్రామాల్లో ఎటువంటి అనుమానిత వ్యక్తులు కనబడిన స్థానిక అధికారులకు సమాచారం అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక సాయిదళంతో ఎస్ ఎస్ బి మదనపల్లి డిఎస్పి ప్రసాద్ రెడ్డి,ములకలచెరువు సిఐ తమ్మి శెట్టి మధు,గ, పెద్దమండ్యం ఎస్సై చెన్నకేశవ , తహశీల్దార్ లక్ష్మీ నాయక్,ఎంపీడీఓ వెంకట్రామయ్య , సెక్టార్ అధికారి గాజుల రామకృష్ణ, డిటి గౌరీశంకర్,ఆర్ఐ రమేష్ విఆర్ఓ శ్రీనివాసులు,వెంకటేష్,శ్రీరాములు,పంచాయతీ కార్యదర్శిలు ఓబులమ్మ, బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: మాజీ మంత్రి సరస్వతమ్మ

రాజంపేట మేజర్ న్యూస్: ఈ నెల 4వ తేదీన జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని శ్రీ చక్ర హైస్కూల్లో 8 వ తరగతి చదువుతున్న కొమ్మినేని ఆనందకృష్ణ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వీరితోపాటు మరి కొంతమంది విద్యార్థులకు ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అంబేద్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణ కేంద్రంలోని జిఎంసి కళ్యాణ మండపంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు సరస్వతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. అనంతరం వ్యాసరచన, చిత్ర లేఖనం పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.